నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 03-09-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 191 | పేజీలు: 4 | వెల: రూ.1/-

గరకిపాడు వద్ద కొట్టుకుపోయిన రహదారి

సూర్యాపేట,సెప్టెంబర్ 2నిజం చెపుతాం న్యూస్) సూర్యాపేట జిల్లా కోదాడ బైపాస్ వద్ద భారీగా సరకు లారీలు నిలిచిపోయాయి. విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై 3 కిలోమీటర్ల మేర ఆగిపోయాయి. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం గరికపాడు వద్ద జాతీయరహదారికొట్టుకుపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది.

యాదాద్రీశుడీని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త జస్టిస్ లక్ష్మణ రెడ్డి

➢ మిగతా 3వ పేజిలో..

ప్రతీ కుటుంబానికి తక్షణమే

రూ.10 వేల సాయం

- ఇంటింటికి తిరిగి బాధితులకు నిత్యావసరాలు అందించాలి
- మంత్రులతో కలసి త ఖమ్మంలో సిఎం రేవంత్ పర్యటన

ఖమ్మం,సెప్టెంబర్ 2 (నిజం చెపుతాం న్యూస్)

వరదలకు నష్టపోయిన ప్రతీ కుటుంబానికి తక్షణమే రూ.10 వేల తక్షణ సాయం అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా వరద ప్రాంతాల్లో మంత్రులతో కలసి సిఎం రేంవత్ పర్యటించారు. భారీ వర్షాలకు అతాలకుతలం అయిన ఖమ్మం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటిస్తున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రులు పొంగులేటి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలిస్తున్నారు. పోలేపల్లిలో వరద బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్..మున్నేరు వరద వందలాది కుటుంబాల్లో విషాదం నింపిందన్నారు. వరదలో నష్టపోయిన కుటుంబాలను ఆదుకుంటామన్నారు. ఇంటింటికి తిరిగి నిత్యవసర సరుకులు ఇవ్వాలని కలెక్టర్ ను ఆదేశించారు. అధికారులు ఇంటింటికి తిరిగి నష్టం అంచనా వేస్తారని చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలు బాధితులకు అండగా నిలవాలని సూచించారు సీఎం రేవంత్. రూ.650 కోట్లతో మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపడతామని చెప్పారు. ప్రాణ నష్టం వాటిల్లిన కుటుంబానికి రూ.5 లక్షలు ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించారు సీఎం. మిమ్మల్ని ఆదుకునేందుకు ప్రభుత్వం కదిలివచ్చిందన్నారు. నష్టపోయిన బాధితులను సంపూర్ణంగా ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెం దగ్గర వరద ఉధృతితో ఖమ్మం - సూర్యపేట జాతీయ రహదారిపై కొట్టుకపోయిన బ్రిడ్జిని సిఎం పరిశీలించారు.అలాగే పాలేరు రిజర్వాయర్ ను పరిశీలించారు. రాత్రి సీఎం రేవంత్ ఖమ్మంలోనే బస చేయనున్నారు. భారీ వర్షాలకు ఉదయం పాలేరు బ్రిడ్జి తెగిపోయిన సంగతి తెలిసిందే. దీంతో ఏపీ తెలంగాణ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మరో వైపు వరద ప్రభావిత మృతులకు ఎక్స్ గ్రేషియా 4 లక్షల నుంచి 5 లక్షలకు పెంచుతున్న ప్రకటించారు. వరదలకు ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భారీ వానలు, వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఖమ్మం జిల్లా కేంద్రం, మణగూరు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. శనివారం నుంచి కురుస్తున్న వర్షాలతో ఆదివారం ఖమ్మం నగరంలోని పలు కాలనీల్లోకి వరద నీరు చేరింది. మున్నేరును ఆనుకున్న లోతట్టు కాలనీలతో పాటు, లకారం చెరువును ఆనుకొని ఉన్న కాలనీల్లోకి కూడా వరద నీరు చేరింది. నగరంలోని కవిరాజ్ నాగర్, నయాబజార్, ప్రకాశ్ నగర్ చఎ÷-టా ప్రాంతాల్లో ఇండ్లలోకి నీళ్లు వచ్చాయి. నగరంలోని పలు కాలనీల నుంచి లకారం చెర్వులోకి వెళ్లే నాలాలను కబ్జా చేసి, నిర్మాణాలు చేపట్టడంతో వరద నీరంతా కాలనీల్లోకి చేరింది. ఇందిరానగర్, కోర్టు పరిసర ప్రాంతాలతో పాటు కవిరాజ్ నగర్ ప్రధానంగా ముంపునకు గురయ్యాయి. ఆదివారం జిల్లా మొత్తం కలిపి సాయంత్రం 6 గంటల వరకు 269.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. అత్యధికంగా బోనకల్ మండలంలో 43.8, చింతకానిలో 30.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఖమ్మం జిల్లాలో వరద బాధితుల కోసం మొత్తం 39 పునరావాస సహాయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో 7,090 మంది ఆశ్రయం పొందుతున్నారు. వారికి ఉదయం టిఫిన్ తో పాటు భోజనం, ఇతర సౌకర్యాలను కల్పించినట్టు

విజయవాడ వరద ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటన

- బాధితులకు ధైర్య వచనాలు
- సహాయక చర్యలు ముమ్మరం
- అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సూచనలు

అమరావతి,సెప్టెంబర్ 2((నిజం చెపుతాం న్యూస్

విజయవాడ నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటన ముగిసింది. సోమవారం ఉదయం నుంచి ముంపు ప్రాంతాల్లో సుమారు నాలుగు గంటల పాటు నిర్విరామంగా సీఎం పర్యటించారు. యనమలకుదురు, పటమట, రామలింగేశ్వర నగర్, జక్కంపూడి, భవానీపురం తదితర ప్రాంతాల్లో సీఎం పర్యటించి బాధితులతో మాట్లాడారు. ప్రకాశం బ్యారేజీ దిగువ లోతట్టు ప్రాంతాలు, ఎగువ ప్రాంతాల్లోనూ పర్యటించారు. వాహనం వెళ్లగలిగినంత దూరం అందులో.. మిగిలిన చోట్ల కాలినడక వెళ్లారు. కొన్నిచోట్ల మోకాలి లోతు నీటిలోనూ నడుచుకుంటూ వెళ్లారు. బురదలో కాలినడకనే తన పర్యటనను కొనసాగించారు. మరింత ఎక్కువ నీరు ఉన్న ప్రాంతాల్లో బోటు ద్వారా బాధితుల వద్దకు చేరుకుని వారితో స్వయంగా మాట్లాడి కష్టాలు తెలుసుకున్నారు. బాధితులు చెప్పే ఫిర్యాదుల పరిష్కారానికి ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం ఆదుకుంటుందని.. ధైర్యంగా ఉండాలంటూ ప్రజల్లో భరోసా కల్పించారు. ప్రజలను కాపాడే విషయంలో ప్రయత్నాలు ఎక్కడా ఆగకూడదని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వరద పరిస్థితిపై సోమవారం ఉదయం విజయవాడ కలెక్టరేట్‌లో అధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఒక్క రాత్రి ధైర్యంగా ఉండాలని ముంపు ప్రాంతాల ప్రజలకు హామీ ఇచ్చానని సీఎం చంద్రబాబు తెలిపారు. ఆ హామీ నిలబెట్టుకునే దిశగా యంత్రాంగం పనిచేయాలన్నారు. ఎంతమందిని రక్షించగలిగామన్నదే మన లక్ష్యం కావాలన్నారు. బోట్లు కూడా కొట్టుకుపోయే సవాళ్లు మన ముందున్నాయన్నారు. బోట్లలో వచ్చిన వారిని తరలించేందుకు బస్సులు సిద్ధంగా ఉంచాలన్నారు.. అవసరమైతే వృద్ధులు, రోగులు ఇబ్బంది పడకుండా హోటళ్లలోనే ఉంచాలని ఆదేశించారు. బాధితుల కోసం కల్యాణ మండపాలు, ఇతర కేంద్రాలు సిద్ధం చేయాలన్నారు. మొత్తం 47 కేంద్రాలు గుర్తించామని సీఎంకు అధికారులు వివరించారు. ఉదయం 8 గంటల కల్లా ఎంత మందికి ఆహారం అందించారని సీఎం ఆరా తీశారు. సుమారు లక్షన్నర మంది వరకు ఆహార పంపిణీ జరిగిందని అధికారులు తెలిపారు. విపత్తు సమయంలో వరద బాధితులు తీసుకునే తాగునీరు ఎంతో ముఖ్యమని చంద్రబాబు చెప్పారు. అందుబాటులో ఉన్న మినరల్ వాటర్ వారి కోసమే కేటాయించాలని అన్నారు. కృష్ణానది కరకట్టపై వెంకటపాలెం వద్ద గండి పడే పరిస్థితిపై సీఎం ఆరా తీశారు. గండిని పూడ్చగలిగామని సీఎంకు అధికారులు వివరించారు. రాజధాని రైతులు స్వచ్ఛందంగా చూపిన చొరవను ముఖ్యమంత్రి అభినందించారు. కరకట్ట వెంట గండి పడే ప్రాంతాల గుర్తింపునకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేయాలన్నారు. తనతో సహా అధికారులంతా బృందంగా ఏర్పడాలని స్పష్టం చేశారు. విజయవాడ సింగ్‌నగర్ ప్రాంతంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. జోరు వర్షంలో బోటు ఎక్కి సింగ్ నగర్ లోపలికి వెళ్లారు. దాదాపు వంతెనకు ఆనుకుని ప్రవహిస్తున్న వరద నీటిని సీఎం పరిశీలించారు.

మేడిగడ్డ బరాజ్‌కు భారీగా పెరుగుతున్న వరద

జయశంకర్ భూపాలపల్లి,సెప్టెంబర్ 2 (నిజం చెపుతాం న్యూస్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ బరాజ్‌కు వరద భారీగా పెరుగుతున్నది. ఎగువన ఉన్న మహారాష్ట్రతో పాటు స్థానికంగా కురుస్తున్న వర్షాల కారణంతో ప్రాణహిత, గోదావరి నదులు పొంగుతుం డడంతో సోమవారం బరాజ్ వద్ద ఇన్‌ఎ÷-లో 6,79,900 క్యూసెక్కులకు చేరుకోగా మొత్తం 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు వదులుతున్నారు. అలాగే బరాజ్‌కు మానేరు, ఇతర చిన్న కాల్వల ద్వారా 6,42,237 క్యూసెక్కుల వరద వస్తుండగా, మొత్తం 66 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు వదులుతున్నారు. కాగా, కాళేశ్వరం వద్ద గోదావరి ఉధృతి భారీగా పెరిగింది. ఉదయం మూడు లక్షల క్యూసెక్కుల వరద ఉండగా, సాయంత్రానికి అది 7 లక్షలకు చేరుకుంది. గోదావరి గంట గంటకు పెరుగుతుండడంతో అధికారులు అక్కడే ఉంటూ గస్తీ కాస్తున్నారు.

ప్రజలను ఆదుకోవడంలో శ్రద్ధపెట్టండి

ప్రభుత్వానికి హరీష్ రావు వినతి

హైదరాబాద్,సెప్టెంబర్ 2నిజం చెపుతాం న్యూస్)

ప్రజలు కష్టాల్లో ఉన్నారని, సహాయక చర్యల కోసం ఆర్తిగా ఎదురుచూస్తు న్నారని మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఇంట్లో వరద నీరు, కంట్లో ఎడతెగని కన్నీరు వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వరద సృష్టించిన విలయాన్ని చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని వాపోయారు. ప్రభుత్వం కొంతకాలం శుష్క రాజకీయాలు, కూల్చివేతలను ఆపి బాధితులను ఆదుకోవడంపై సంపూర్ణంగా దృష్టి కేంద్రీకరించాలని కోరారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. ఇప్పటికే తక్షణ సహాయ చర్యలు అందలేదని జనం తమ ఆవేదన, ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బాధ్యతాయుతంగా మనసుపెట్టి చర్యలు తీసుకోవాలని.. వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరాను పునర్దరించాల్సిన చోట వేగంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆహారం, నీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అసలే రాష్ట్రం విష జ్వరాలతో విలువిలలాడు తోందన్నారు. వరదల వల్ల మరింత విజృంబిచే ప్రమాదం ఉందని చెప్పారు.

నేడు పలు జిల్లాలకు వర్ష హెచ్చరిక

అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు సిఎస్ ఆదేశం

హైదరాబాద్,సెప్టెంబర్ 2 నిజం చెపుతాం న్యూస్ రాష్ట్రంలోని దాదాపు 11 జిల్లాల్లో మంగళవారం భారీ వర్షాలుంటాయని వాతావరణశాఖ హెచ్చరించిందని, ఈ క్రమంలో ఆయా జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. రానున్న 24గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలున్నాయన్నారు. ఆదిలాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కుమ్రంభీం ఆసిఫాబాద్, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సీఎస్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా జిల్లాల్లో వరద పరిస్థితులు, పునరావాసం, సహాయక చర్యలపై సమీక్షించారు. డీజీపీ జితేందర్, విపత్తుల నిర్వహణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, ÷ర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్ ఈ టెలీకాన్ఫరెన్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కలెక్టర్లు ముందస్తు ప్రణాళిక రూపొందించి.. ఆస్తి, ప్రాణనష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

అర్ధరాత్రి బాధితులకు బాసట

- ఆహారం అందిస్తూ భరోసా ఇచ్చిన అనిత

అమరావతి, సెప్టెంబర్ 2(నిజం చెపుతాం న్యూస్) ఆంధ ప్రదేశ్‌ను వరదలు ముంచెత్తాయి. భారీ వర్షాలకు గ్రామాలు, రోడ్లు.. వాగులు, నదులను తలపిస్తున్నాయి. ఎక్కడ చూసినా నీట మునిగిన ఇళ్లే కనిపిస్తున్నాయి. ప్రజలు నానావస్థలు పడుతూ బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత ఆదివారం అర్ధరాత్రి సమయంలో విజయవాడలోని బుడమేరు ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. రాత్రి మె?త్తం పర్యటిస్తూ వరదల్లో చిక్కుకుని ఆకలితో అలమటిస్తున్న వందలాది మంది ప్రజలకు దగ్గరుండి మరీ ఆహారాన్ని పంపిణీ చేసే పనులను నిరంతరం పరిశీలించారు.

తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ముప్పుకు గురైన ప్రాంతాన్ని సందర్శించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

➢ మిగతా4వ పేజిలో..

వరదప్రాంతాల్లో పర్యటించండి

- వరదలను జాతీయవిపత్తుగా గుర్తించండి
- ప్రధానికి సిఎం రేవంత్ లేఖ
- వరదలపై అధికారులు, మంత్రులతో సమీక్ష
- చనిపోయిన కుటుంబాలకు సాయం 5లక్షలకు పెంపు
- భవిష్యత్ అవసరాల కోసం తెలంగాణ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సంస్థ ఏర్పాటు

హైదరాబాద్,సెప్టెంబర్ 2((నిజం చెపుతాం న్యూస్)

తెలంగాణలోని వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించాలని కోరుతూ ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. వరదలను జాతీయ విపత్తుగా పరిగణించాలని అందులో పేర్కొన్నారు. రాష్ట్రానికి తక్షణ సాయం అందజేయాలని లేఖలో కోరారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య లేకుండా కమిషనర్లు చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఖమ్మంలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి రోడ్డు మార్గంలో బయలుదేరారు. మార్గమధ్యలో కోదాడలో ముంపు ప్రాంతాలను ఆయన పరిశీలించనున్నారు. రాత్రి ఖమ్మంలో బస చేయనున్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లాలో సీఎం పర్యటిం చనున్నారు. తెలంగాణలో వరద సాయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా పెంచుతూ కీలక ప్రకటన చేశారు. వరదల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం 4 లక్షల నుంచి 5 లక్షలకు పెంచుతూ సీఎం నిర్ణయం తీసుకున్నారు. సోమవారం కమాండ్ కంట్రోల్ రూంలో వర్షాలపై సమావేశం నిర్వహించారు. చనిపోయిన పాడి గేదెలు ఒక్కో దానికి ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ. 30 వేల నుంచి రూ. 50 వేలకు పెంచాలని, మరణించిన మేకలు, గొర్రెలకు ఒక్కోదానికి ఇచ్చే రూ. 3 వేల సాయం రూ.5 వేలకు పెంచాలని సీఎం ఆదేశించారు. తక్షణం బాధిత కుటుంబాలకు అందించాలని సూచించారు.

గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే నారాయణపురం సర్పంచ్ గా సేవలందించడానికి సిద్ధం

దూసరి వెంకటేశం గౌడ్,జిల్లా బీసీ నాయకుడు

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం ,సెప్టెంబర్ 2(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే నారాయణపురం సర్పంచ్ గా సేవలందిస్తానంటున్న దూసరి వెంకటేశం గౌడ్. నారాయణపురం గుండ్లమెట్ట కాలనీలో నివాసముంటున్న వెంకటేష్ గౌడ్,గత 25 సంవత్సరాలుగా నారాయణపురం రాజకీయాల్లో తనదైన శైలిలో గుర్తింపు పొందిన వ్యక్తి,నారాయణపురం గ్రామ ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ రాజకీయంగా,ఎంతోమంది వ్యక్తులకు ఉపాధిని అందించారు.ఈసారి జరిగే స్థానిక సంస్థల ఎలక్షన్లలో తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి సిద్ధంగా ఉన్నాను అన్నాడు.మరి గ్రామ ప్రజల తీర్పు ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే.ఆయన వ్యక్తిగత అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 2(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా నారాయణపురం లోని స్థానిక చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వృద్ధులకు చేతి కర్రలు గ్రామ ప్రజలకు పండ్లు పంచారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి,జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి సతీష్,మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ్మ,ఎండి రహీం షరీఫ్,కరంటోతు రమేష్ నాయక్,పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

జనగాం గ్రామంలో ఘనంగా ఈదమ్మ దేవత బోనాల పండుగ

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 2 (నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం ,గ్రామంలో అంగరంగ వైభవంగా ఈదమ్మ దేవత బోనాల పండుగ నిర్వహించారు.ప్రతి ఇంటి నుండి బోనాలు తీసుకొని బోనాలతో ఊరేగింపుగా ఆమ్మవారి ఆలయ ప్రాంగణానికి చేరుకుని గుడిచుట్టూ ప్రదక్షిణలు చేశారు.నైవేద్యం అమ్మవార్లకు సమర్పించి చల్లగా చూడాలని మొక్కులు తీర్చుకున్నారు.ఈదమ్మ బోనాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.బోనాల ఉత్సవాలను తిలకించేందుకు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో మంచాల గాలయ్య,మంచాల సైదులు,మంచాల ఐలయ్య,మంచాల లింగస్వామి,మంచాల రాములు,మంచాల శ్రీను,మంచాల శంకరయ్య,మంచాల ఏసు,రాజు,కృష్ణ,గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులగణన, రిజర్వేషన్ల పెంపు కోసం నిరసన - నల్లగొండ కలెక్టరేట్ ముట్టడి

మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 2 (నిజం చెపుతాం న్యూస్)

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నల్లగొండలోని కలెక్టరేట్ వద్ద బీసీ కులగణన తక్షణమే చేపట్టాలని, రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు పెద్ద ఎత్తున నిరసన చేపట్టాయి. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బి.సి. డిక్లరేషన్ ప్రకారం, ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ ఈ ముట్టడి కార్యక్రమం జరిగింది.లినిరసనకారుల డిమాండ్స్:

1. లిసమగ్ర కులగణన:లి తెలంగాణ రాష్ట్రంలో బీసీల కుల గణన వెంటనే ప్రారంభించి, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. 2. లిరిజర్వేషన్లు పెంపు తర్వాత ఎన్నికలు:లి రిజర్వేషన్లు పెంచిన తర్వాత మాత్రమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు.

3. లికేంద్ర జనగణనలో బీసీ కులగణన:లి కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జాతి జనగణనలో బీసీ కులగణనను కూడా పొందుపరచాలని విజ్ఞప్తి చేశారు.

బీసీ సంక్షేమ సంఘం నాయకులు:వల్ల సోమ మల్లన్న ముదిరాజ్ (అధ్యక్షులు), వేలపట్ల సత్యనారాయణ (కార్యనిర్వాహకీ అధ్యక్షులు), కేశబోయిని శంకర్ ముదిరాజ్ (ప్రధాన కార్యదర్శి), కెరేకంటి కాశయ్య గౌడ్ (సీనియర్ ఉపాధ్యక్షులు) తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మిర్యాలగూడ కె.వి. స్కూల్ విద్యార్థుల విజయం

మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 2 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడలోని కె.వి. స్కూల్ విద్యార్థులు, ఎన్ఎస్పి కాంప్లెక్స్, రాజీవ్ గాంధీ గ్రౌండ్ వద్ద డి.ఎస్.ఏ. బాక్సింగ్ కోచ్ ఈ. రవీందర్ గౌడ్ వద్ద శిక్షణ తీసుకుంటున్నారు. 2024 జులై 11న గోల్కొండలో నిర్వహించిన కె.వి. స్టేట్ టోర్నమెంట్‌లో ఐదుగురు విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. అండర్ 14 మరియు అండర్ 17 కేటగిరీలలో ఇద్దరు బాలికలు మరియు ముగ్గురు బాలురు పతకాలు సాధించారు.ఈ విజయంతో, ఈ విద్యార్థులు సెప్టెంబర్ 5 నుండి 8 వరకు నిర్వహించనున్న నేషనల్స్‌లో పాల్గొననున్నారు. ఈ విజేతలు:

1. ఎస్.కె. ఫరియహా2. బి. యోగిత3. చి. విష్ణు4. ఎస్.కె. సుఫియన్5. ఎస్.కె. రంజన్ వీరిని కె.వి. స్కూల్ ఛైర్మన్ శ్రీనివాస్ రావు గారు అభినందించారు. అలాగే, మరిన్ని విజయాలను సాధించి, పాఠశాలలో కూడా మంచి ఫలితాలను సాధించాలని వారు సూచించారు. కోచ్ ఈ. రవీందర్ గౌడ్ గారిని కూడా అభినందిస్తూ, మరి కొంతమంది విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు. సంప్రదించడానికి ఈ. రవీందర్ గౌడ్ (బాక్సింగ్ కోచ్) ఫోన్: 9959196986

వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘనంగా నివాళులు-ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 2 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ వద్ద దివంగత నేత స్వర్గీయ లిడాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి కీర్తి అమరమైనది అని, వారి పరిపాలనలో పేదలు, రైతులు, కార్మికులు అందరికీ అందించిన సేవలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి వైయస్ చేసిన సేవలు గొప్పవి, కాంగ్రెస్ పార్టీకి మరియు తెలుగు ప్రజలకు ఆయన మరణం తీరని లోటు. ఆయన స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని పలు ప్రాధాన్యత కలిగిన కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు. లివైయస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు చేసిన సేవలు, ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు, ముఖ్యంగా 108 అంబులెన్స్ సేవలు ప్రస్తుత రాజకీయ నేతలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు. మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ తరపున, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.

ముదిరాజ్‌లపై దాడులు, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం

మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 2 (నిజం చెపుతాం న్యూస్)

తెలంగాణలోని ముదిరాజ్‌లు, తమ హక్కులను సాధించేందుకు మరియు తమకు న్యాయం జరుగాలంటే, సమాజంలో ఉన్న విభజనలను పక్కన పెట్టి ఐక్యంగా పోరాడాలని కోరుతున్నారు. ముదిరాజ్ జేఏసీ తెలంగాణ ఏర్పాటు చేసి, ఈ పోరాటాన్ని మరింత పటిష్టంగా చేయాలని నిర్ణయించారు.గత వారం బాల్కొండ రామక్కపెట్ గ్రామంలో ముదిరాజ్‌లపై జరిగిన దాడిని, గత పది సంవత్సరాలలో మనపై అనేక దాడులు జరిగాయని, తెలంగాణ ముదిరాజ్ సంఘం మరియు ముదిరాజ్ జేఏసీ తీవ్రంగా ఖండించాయి. – కామారెడ్డి రాజంపేటలో ముదిరాజ్‌లపై దాడి చేసి, పోలీసులు సహాయంతో చేపలను లూటీ చేసారు. – కొర్వి మండల కాసింపల్లీ గ్రామం మరియు ఉప్పరి గూడెం చెరువులలో దాడులు చేసి, 20 లక్షల చేపలను చోరీ చేసారు. – సిర్సిల్లా జిల్లాలో, గంబీరు పేట గ్రామంలో 7 చెరువులలో ముదిరాజ్‌లపై దాడులు చేసి, లక్షలాది రూపాయల చేపలను లూటీ చేసారు. – వారంగల్ రూరల్ జిల్లా చెన్నా రావుపేట మరియు మరిపెడ గ్రామాలలో కూడా ముదిరాజ్‌లపై దాడులు జరిగాయి.మహబూబాబాద్, నర్సింహులుపేట, ఫరూక్ నగర్ తదితర ప్రాంతాలలో ముదిరాజ్‌లపై మరిన్ని దాడులు జరిగాయి. ముదిరాజ్‌లకు జరిగిన ఈ అన్యాయానికి, బి ఆర్ ఎస్ పార్టీ అండదండలతో జరిగిన ఈ దాడులు సహా ప్రతీ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ముదిరాజ్‌ల న్యాయం కోసం మరింత పోరాటం చేస్తామని తెలంగాణ ముదిరాజ్ సంఘం వెల్లడించింది.రాబోయే ఎన్నికల సందర్భంలో ముదిరాజ్‌లకు చెందిన నాయకులతో, హైదరాబాద్‌లో ముఖ్యమైన సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ముదిరాజ్ జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సభలు మరియు సమావేశాలు నిర్వహించి, ముదిరాజ్‌ల శక్తిని ప్రపంచానికి చూపించాలన్నదీ లక్ష్యం.సంప్రదించ డానికి: జగన్ మోహన్ ముదిరాజ్, అధ్యక్షుడు, తెలంగాణ ముదిరాజ్ సంఘం

పొంగి పొర్లుతున్న కల్వల పాలెం చెక్ డ్యాము

మాడుగుల పల్లి మండలం సెప్టెంబర్ 2 (నిజం చెప్తా)

మాడుగులపల్లి మండలం కల్వల పాలెం గ్రామంలో అలుగు పొంగుతున్న చెక్ డాం నిండుకుండలా నీరు అలుగుపడంతో కలువలపాలెం గ్రామ రైతులు బొమ్మకల్లు చల్లగూడెం భీమనపల్లి పొలాలు ఉన్నటువంటి రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు పంటలకు కావాల్సినంత నీరు వస్తుందని సంతోషం వ్యక్తం చేశారు

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 01(నిజం చెపుతాం)

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారి పిలుపు మేరకు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా"కలెక్టరేట్ ల ముట్టడి"లో భాగంగా ,సోమవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సబ్ కలెక్టర్ గంగాధర్ గారికి వినతి పత్రమును సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షుడు కొత్త నరసింహా స్వామి పాల్గొని మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం బీసీల కులగలను చేపట్టి రాబోయే స్థానిక ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు చేసిన తర్వాతనే ఎన్నికల నిర్వహించాలని, ఈ దేశంలో అన్ని జంతువులకు లెక్కలు ఉన్నాయి కానీ బీసీలకు లెక్కలు లేకపోవడం చాలా దురదృష్టకరమని అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో, కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిందని, తమ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు స్థానిక ఎన్నికలు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే, స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని, హామీ ఇవ్వడం జరిగిందని, కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం బీసీల లెక్కలను తేల్చిన తర్వాతనే బీసీలకు రావాల్సిన రాజ్యాధికారంలో వాటాను 42 శాతం స్థానిక ఎన్నికల్లో నైనా ప్రకటించి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొజ్జ సాంబేష్,రాష్ట్ర కార్యదర్శి జూగంటి ప్రవీణ్ కుమార్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు అశోక చారి, గొల్లపల్లి లక్ష్మణ్ గౌడ్, చేర్క సత్తెమ్మ, వడ్ల శ్రీనివాస్ చారి తదితరు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 53వ జన్మదిన వేడుకలు

శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహిం చిన పర్నె శివారెడ్డి, జనసైనికులు

చౌటుప్పల్, సెప్టెంబర్ 2 (నిజంచెపుతాం)

ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 53వ జన్మదిన సందర్భంగా చౌటుప్పల్ జనసేన పార్టీ ఆధ్వర్యంలో వలిగొండ రోడ్డులో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు పర్నె శివారెడ్డి, ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.21 కొబ్బరికాయలు కొట్టి, దేవాలయ ఆవరణలో కేక్ కటింగ్ చేశారు.ఈ సందర్భంగా పర్నే శివారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీచేసిన 21 స్థానాలు అసెంబ్లీ,2 లోక్ సభ స్థానాల్లో గెలిచి కూటమి ప్రభుత్వం ఏర్పాటులో కీలక పాత్ర పోషించిందన్నారు.దేశం మొత్తంలో 100% స్ట్రైక్ సాధించిన ఏకైక పార్టీ జనసేన పార్టీ అని, తెలంగాణలో కూడా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధం అవుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తోర్పునూరి లింగస్వామి,మండల నాయకులు పెద్దగోని లింగస్వామి,ప్రశాంత్, పల్చం శ్రీకాంత్,చీమకండ్ల మధు,కునూరు శ్రీకాంత్,రాజు,మహేశ్, నరేష్,రాజు,శ్రీశైలం, శివ,రేహాన్,అంజి,బాల్ రాజ్,నరసింహ,సాయి తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట లో ఘనంగా ఆర్యవైశ్యుల బోనాలు

సామూహికంగా మొక్కులు చెల్లించుకుని పూజలు

రాజాపేట సెప్టెంబర్ 2(నిజంచెపుతాం)రాజాపేట మండల కేంద్రంలో సోమవారం ఆర్యవైశ్యులు సామూహిక బోనాలను పోచమ్మతల్లి కి సమర్పించారు.డప్పు చప్పుళ్ళతో సాంప్రదాయబద్ధంగా ఈ కార్యక్రమం జరిగింది. గడికోట లోని పోచమ్మకు బోనము కుండలో తెచ్చిన నైవేద్యాన్ని సమర్పించారు.బోనం ను పూలతో పసుపు కుంకుమలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆర్యవైశ్య మహిళలు సామూహికంగా అమ్మవారికి చీర, జాకెట్, గాజులు సమర్పించారు. బోనంతో తెచ్చిన నైవేద్యం దీపంతో అమ్మవారికి పూజలు చేశారు. మంగళహారతులతో పాటలు పాడి భక్తిని చాటుకున్నారు. ప్రజలను, ప్రాంతాన్ని, కుటుంబ సభ్యులను, బంధువులను అందరినీ చల్లగా చూడాలని ఆరోగ్యంగా ఉంచాలని వేడుకున్నారు.మొదటగా బొడ్రాయి వద్ద పుల్లూరు ఉపేందర్ ,బుడమ సత్య నారాయణ,గడికోట వద్ద నంగునూరి రాజు ,పుల్లూరు ఉపేందర్, గడి మైసమ్మ వద్ద పెద్ది సంతోష్, పుల్లూరు చరణ్ లు నారికేల సమర్పణ చేసి పూజలు చేశారు. నల్ల పోచమ్మ దగ్గర ఇమ్మడి నర్సింలు మార్త సంతోష్, నంగునూరు సోమయ్య, బెజగం శ్రీనివాస్ లు పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారు. వివిధ ప్రాంతాలలో ఉద్యోగ ,వ్యాపార, ఇతర కారణాల దృశ్య నివసిస్తున్న స్థానికులు, బంధువులు, మిత్రులు ఈ పండుగలో పాల్గొన్నారు. ఆర్యవైశ్యుల బోనాల పండుగ సందర్భంగా గ్రామంలో సందడి నెలకొంది.

ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

రక్తదానం చేసిన అభిమానులు అనంతరం పులిహోర పంపిణీ

అడవిదేవులవల్లి:సెప్టెంబర్ 02(నిజం న్యూస్)

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణం నందు సోమవారం ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో 20 మంది జనసైనికులు పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా కేకు కటింగ్ చేసి పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పులిహోర పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న జనసైనికులకు,మెగా అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ కే జానీ పాషా, కనకయ్య, భార్గవ్,అనిల్,లింగేష్ యాదవ్ ఎస్.కె మాసూద్ పాషా,ఈ నాగి,బండి శ్రీను, గాండ్ల వెంకటేశ్వర్లు,కే మహేష్,కే జాన్,వలి రాజు,పరమేష్,పాశం చందరావు,బి సేవ్య,మనీ,శ్రీనివాస్,భిక్ష తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్ పెంచాలి

అదనపు కలెక్టర్ వినతి పత్రం అందజేసిన జూకంటి ప్రవీణ్ కుమార్

రాజాపేట,సెప్టెంబర్2(నిజంచెపు తాం)

బీసీ కులగనన చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ గంగాధర్ ని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగాబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో కుక్కలకు, నక్కలకు,పశుపక్షాదులకు లెక్కలు ఉన్నాయి కానీ ఈ దేశ జనాభాలో 50 శాతం పైగా ఉన్న బీసీలకు లెక్కలు లేకపోవడం వలన సమస్త రంగాల్లో తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు.ఎన్నికల హామీ మేరకు బీసీల సమగ్ర కులగనన చేపట్టి బీసీ రిజర్వేషన్ పెంచుటకై స్పష్టమైన కార్యాచరణను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.లేనియెడల బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.వినతి పత్రం అందజేసిన వారిలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి,జిల్లా నేతలు సాయిని నరేందర్,బొజ్జ సాంబేష్, అశోక్ చారి తదితరులు పాల్గొన్నారు.

విజృంభిస్తున్న విష జ్వరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనూర్ జైపాల్ రెడ్డి

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 2, (నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం రాష్ట్రంలో విష జ్వరాలు తీవ్రస్థాయిలో విభింబిస్తున్నాయి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిమిర్యాల మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి,ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,కాచి వడపోసిన నీటిని మాత్రమే తాగాలని,బయటి ఆహారం తీసుకోకూడదని తెలియజేశారు. గర్భిణీలు, చిన్నపిల్లలు,వృద్ధులు,అత్యంత జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు.జ్వరం, ఇతర ఇబ్బందులు వచ్చినట్లయితే వెంటనే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చూపించాలని తెలిపారు.

సీజనల్ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్

రిపోర్టర్ కృష్ణ ,నాంపల్లి, సెప్టెంబరు2, (నిజంచెపుతాం): జిల్లా వైద్యాధికారి నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఇందులో భాగంగా సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రోగులకు అవగాహన కల్పించారు.గ్రామస్థాయి నుంచి ప్రతి పల్లెలో జరం సర్వే విస్తృతంగా నిర్వహించాలని తెలియజేశారు.సీజనల్ జ్వరాల పట్ల అవగాహన కల్పిస్తూ వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ ఇజ్రత్,డాక్టర్ తరుణ్,ఇతర వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

యాదాద్రీశుడీని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త జస్టిస్ లక్ష్మణ రెడ్డి

యాదగిరిగుట్ట, సెప్టెంబర్2(నిజంచెపుతాం)

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని సోమవారం ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణ రెడ్డి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు ఆలయ అధికారులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలుకగా,ప్రధాన ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం నిర్వహించగా.ఆలయ ఈవో భాస్కరరావు స్వామివారి ప్రసాదం అందజేశారు.

మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి క్యాంప్ ఆఫీసులోఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

మునుగోడు సెప్టెంబర్ 02 (నిజం చెబుతాం): (నిజంచెపుతాం): మునుగోడు మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా క్యాంపు కార్యాలయం లోని కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమనపల్లి సైదులు, పాల్వాయి చెన్నారెడ్డి, సాగర్ లింగస్వామి, బుడిగపాక రవి, గోదల శంకర్ రెడ్డి, జనుగల సైదులు, ముత్యాలు, కదిరి లింగస్వామి, కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు...

సింగారం గ్రామంలో పేరుకుపోయిన మురుగునీటి కాలువలను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి మురళి

మునుగోడు సెప్టెంబర్ 02 (నిజం చెబుతాం): జిల్లా పంచాయతీ అధికారి మురళి సోమవారం సాయంత్రం మునుగోడు మండలంలోని సింగారం గ్రామాన్ని సందర్శించి పారిశుద్ధ్యం పనులను పరిశీలించారు. రెండవ వార్డులో అధ్వాన్నంగా ఉన్న మురుగునీటి కాలువను పరిశీలించి వెంటనే కాలువలో పేరుకుపోయిన మట్టిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. గ్రామంలో సిబ్బంది కొరత ఉన్నందున మునుగోడు నుండి ఆరుగురు పారిశుద్ధ్య సిబ్బందిని గ్రామానికి పంపిస్తామని చెప్పారు. గ్రామంలో ఉన్న మురుగునీటి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, రోడ్ల వెంట చేతచేదారాన్ని తొలగించాలని సిబ్బందికి ఆదేశించారు. చౌరస్తాలో శిథిలావస్థలో ఉన్న పాత ఇంటి గోడలను స్వచ్ఛంద%శీ%గా తొలగించివేయాలని ఇంటి యజమాని దేశెట్టి వెంకటేశ్వర్లు కు డీపీఓ చెప్పారు. గ్రామంలోని మురుగునీటితో పాటు వరదనీరు ఊరు అవతలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డీపీఓకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ స్వరూపారాని, పంచాయతీ కార్యదర్శి గీత, గ్రామస్థులు పాల్గొన్నారు...

చొల్లేడు లబ్ధిదారునికి సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

మునుగోడు సెప్టెంబర్ 02 (నిజం చెబుతాం):

మునుగోడు మండల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్క్ చెల్లెలు గ్రామానికి చెందిన నామోజు పద్మ %ష%/నర్సింహ చారికి 28000 చెక్కు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు మండల, మాజీ మండల పార్టీ అధ్యక్షులు జాల వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు బుడిగపాక రవి, మాజీ ఎంపిటిసి పందుల భాస్కర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి రఫిక్, మాజిసర్పంచ్ జనిగల సైదులు, మాజీ ఉప సర్పంచ్ గోదాల శంకర్ రెడ్డి, జనిగల ముత్యాలు, కదిరే లింగయ్య, కొంక నాగరాజు, కొంకస్వామి, కొంకరాజు తదితరులు పాల్గొన్నారు...

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

చౌటుప్పల్,సెప్టెంబర్ 2(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మున్సిపాలిటీ 3 వ వార్డు లింగోజిగూడెంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం బాధితులు దాచేపల్లి వెంకటరమణ తండ్రి దాచేపల్లి వీరయ్య కు సీఎం సహాయ నిధి మంజూరైన 28000/-వేల రూపాయలు చెక్కును స్థానిక కౌన్సిలర్ బండమీది మల్లేష్ చేతుల మీదుగా వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ఎర్రగోని లింగస్వామి యాదవ్, మున్సిపల్ ఉపాధ్యక్షులు కళ్లెం దయాకర్ రెడ్డి, మున్సిపల్ జనరల్ సెక్రెటరీ బండమీది వెంకటేష్,బండమీది ఎల్లయ్య,మధోరి సురేష్, బాతరాజు యాదయ్య, ఎన్ఎస్ యుఐ నాయకులు ఎర్రగోని నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

డా:వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి

చౌటుప్పల్,సెప్టెంబర్ 2(నిజంచెపుతాం):

చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ స్మారక భవనంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదల పెన్నిధి,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,పేద ప్రజల మొహంలో ఆనందం కలిగేలా రాజీవ్ ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్,జల యజ్ఞం లాంటి ప్రతిష్టాత్మక పథకాలను తీసుకువచ్చి పేదరిక నిర్మూలన కోసం నిరంతరం కృషి చేసిన శ్రామికుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు.ఆయన పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్,ఎంఏ ఖయ్యూం,నల్ల నర్సింహ, మొగుదాల రమేష్ గౌడ్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఢిల్లీ చంద్రకళ,చింతల సాయిలు,కామిశెట్టి భాస్కర్,ఎండి హన్ను భాయి,బద్రి లింగయ్య, చెరుకు లింగస్వామి,రాచకొండ భార్గవ్,ఊదర యాదయ్య,మాదాని గోపాల్,కందగట్ల చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం

చింతపల్లి సెప్టెంబర్ 2 నిజం చెపుతాం..

మండల పరిధిలోని కుర్మేడ్ గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు ఉప్పు శ్రీశైలం ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణయ్య,ఉపాధ్యక్షులు ఏకుల జంగయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుర్మేటి అభిలాష్,ఉపాధ్యక్షులు గజ్జ అనిల్,మాజీ సర్పంచ్ గౌని జంగయ్య,కుర్మేటి బజారు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాదిరి మల్లేష్,కుర్మేటి రామకృష్ణ,పులికంటి యాదగిరి,ఈసీనెంబర్ గజ్జ నాగరాజ్,బనావత్ రూప్సింగ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో చివరి శ్రావణ సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు

చౌటుప్పల్,సెప్టెంబర్ 2(నిజంచెపుతాం):

చౌటుప్పల్ మున్సిపల్ పట్టణం చిన్న కొండూరు రోడ్డులో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం లో చివరి శ్రావణమాసం సోమవారం సందర్భంగా దేవాలయంలో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం మరియు సహస్ర లింగార్చన కార్యక్రమం వేద పండితులచే ఘనంగా భక్తుల సహకారంతో నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని వేదపండితులు పెద్ది సుధాకర్ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు,వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్,బొబ్బిల్ల మురళి,కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా,గుర్రం వెంకటేశం,పోలోజు శ్రీలత శ్రీనివాస్,తూర్పాటి నరసింహ,కార్యక్రమ దాతలు మంచికంటి భాస్కర్ గుప్తా, మొగుదాలరమేష్ గౌడ్,తాడూరు వెంకటేశం,ఎరుకల శ్రీకాంత్ గౌడ్,భరత్ గౌడ్ మరియు ప్రముఖులు ఆకుల ఇంద్రసేన రెడ్డి,బోయ దేవేందర్,సుర్వి నరసింహ గౌడ్,గుజ్జుల సురేందర్ రెడ్డి,ఉడుగు మల్లేష్ గౌడ్,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,ఉప్పల కృష్ణ గుప్తా,ఎరుకల మల్లేష్ గౌడ్,బొబ్బిళ్ళ శ్రీరాములు,ఊడుగు శ్రీనివాస్ గౌడ్,ముత్యాల భూపాల్ రెడ్డి,డాకోజు లక్ష్మీనారాయణ, దేవరకొండ భూపాల్ చారి,జక్కర్తి శేఖర్, చిలువేరు శ్రీశైలం, బొబ్బిల్ల కాళేశ్,ఊడుగు వెంకటేశ్ గౌడ్,వర్కాల రవి గౌడ్,సంగమేశ్వర్ బొబ్బిల్ల రాజేందర్, ఊడుగు రమేష్ గౌడ్, మహిళా భక్తులు ముట్టుకులోజు నీరజ,గుర్రం విమల, బొబ్బిళ్ళ సంధ్య,ఉప్పల కుసుమ,గర్దాస్ లక్ష్మి,నిమ్మల అండాలు,కీర్తన, మాధవి,సుజాత, లావణ్య,పారిజాత, కొంపల్లి లక్ష్మి, శమంతకమణి తదితర భక్తులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ క్రైస్తవ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 2 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు విజయ గార్డెన్స్ లో ఈరోజు క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రైస్తవ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మిర్యాలగూడ శాసనసభ్యులు గౌరవనీయులు బత్తుల లక్ష్మారెడ్డి క్రైస్తవ సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మిర్యాలగూడ నియోజకవర్గంలో క్రైస్తవ సోదరులు ఐకమత్యంతో ఉంటే, వారు ఒక బలమైన సంఘంగా ఎదుగుతారని ఆయన చెప్పారు. తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ కూడా పాల్గొన్నారు.

వాసవి క్లబ్ మిర్యాలగూడ వనిత శాఖ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం

మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 2(నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్‌లో అమావాస్య సందర్భంగా సోమవారం మధ్యాహ్నం 12:30 గంటలకు వాసవి క్లబ్ వనిత మరియు వనిత కుసుమాంబ మిర్యాలగూడ శాఖ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం వాసవి క్లబ్ వ్యవస్థాపకుడు కల్వకుంట్ల చంద్రసేన గుప్తా జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తూ నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ సిల్వర్ స్టార్ కె సి జి ఎఫ్ శ్రీమతి రాయపూడి భవాని గారు, రీజియన్ 8 రీజియన్ చైర్ పర్సన్ సిల్వర్ స్టార్ కేసీ జిఎఫ్ శ్రీమతి వీరవెల్లి పద్మావతి ఐపీసీ కేసీజీఫ్ మిట్టపల్లి భాస్కర్ గారు, జోన్ చైర్పర్సన్ సిల్వర్ స్టార్ కే సి జి ఎఫ్ శ్రీమతి కొప్పురావూరి రమాదేవి , డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ శ్రీమతి తిరునగరి పద్మావతి గారు హాజరయ్యారు.అంతేకాక, వాసవి క్లబ్ వనిత ప్రెసిడెంట్ సిల్వర్ స్టార్ కే సి జి ఎఫ్ శ్రీమతి కొండూరు ఇందిరా గారు, వాసవి క్లబ్ వనిత కుసుమాంబ ప్రెసిడెంట్ కేసిజిఎఫ్ శ్రీమతి గుండ లక్ష్మి , సెక్రెటరీ కే సి జి ఎఫ్ శ్రీమతి వీరవెల్లి శ్రీదేవి మరియు సభ్యులు కే సి జి ఎఫ్ శ్రీమతి జె ని పద్మావతి కే సి జి ఎఫ్ శ్రీమతి సోమ రమ్య పాల్గొన్నారు.

6న జరిగే ధర్నాకు వ్యవసాయ కార్మిక సంఘం మద్దతు

వ్య. కా. సం. నేత ధనుంజయ నాయుడు వెల్లడి

సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 2 నిజం చెపుతాం న్యూస్

ఈనెల ఆరవ తేదీన సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నాకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తన సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నట్లు ఆ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వెల్లడించారుసోమవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం ధర్మ భిక్షం భవన్ నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో.....కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన దగ్గర నుంచి రోజు రోజుకు నిత్య జీవితావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయని,, కానీ రైతు పండించిన పంటకు మాత్రం గిట్టుబాటు ధర లభించడంలేదని, ఎన్డీఏ సర్కారు పూర్తిగా కార్పొరేటు శక్తులకు అనుకూలంగా మారిందని, ప్రజా ఉద్యమాలు నిర్మించడం ద్వారానే నరేంద్ర మోడీ అవసరిస్తున్న విధానాలను వెనక్కి కొట్టగలుగుతామని ఆయన అభిప్రాయపడ్డారు. వర్షాలతో తెలంగాణ మొత్తం అతలాకుతలమైతే మంత్రులు చోద్యం చూస్తూ ఉన్నారని విమర్శలు వెల్లు వెత్తుతున్నాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి సంబంధిత మంత్రులను శాసనసభ్యులను అధికారులను అప్రమత్తం చేయాలని ఆయన కోరారు ఆరవ తేదీన సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధి కూలీలు వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

మరపురాని మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి..

మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్

సూర్యాపేట్ ప్రతినిధి సెప్టెంబర్ 2 నిజం చెపుతాం న్యూస్

మరపురాని మహానేత దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ చెంచల శ్రీనివాస్ అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రెడ్ హౌస్,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి,కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు కక్కిరేణి శ్రీనివాస్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి ని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేద ప్రజలకు ఎన్నో పథకాలు అమలు చేసి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు పనిచేయాలన్నారు.ప్రజలకు చేరువయ్యే పలు సంక్షేమ పథకాలు ప్రారంభించి చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఇప్పుడున్న ప్రతి నాయకుడు ఆయన అడుగుజాడల్లో నడవాలని, అలాంటి పరిపాలన అందించిన ఆయన మన మధ్య లేకపోవడం దురదృష్టకరమని తెలిపారు.

ఫర్టిలైజర్ షాప్ లోకి భారీగా వరద నీరు. ..

కోదాడ, సెప్టెంబర్ 2 (నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గుడిబండ రోడ్డులో ఉన్నటువంటి ఫర్టిలైజర్ షాప్ లోనికి భారీ ఎత్తున వరద నీరు చేరడంతో యూరియా డిఎపి పొటాష్ మందు కట్టలు పూర్తిగా మునిగిపోయి నీరుగా మారాయి.ఫర్టిలైజర్ షాప్స్ యజమానులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈ సంవత్సరం నాగార్జునసాగర్ పూర్తిగా నిండడంతో రైతులకు మందు కట్టలు అందించేందుకు ఎరువుల కట్టలు అప్పులు చేసి మరి గోదాములలో స్టాక్స్ ని ఉంచడం జరిగిందని. ఈ భారీ వర్షాలకు పూర్తిగా మందు కట్టలు మునిగి తీవ్ర నష్టం వాటిల్లినదని సుమారు మూడు కోట్లకు పైగా తీవ్రంగా నష్టపోయామని కావున వెంటనే స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అగ్రికల్చర్ అధికారులు స్పందించి నష్టపరిహారం అందజేయాల్సిందిగా కోరుచున్నారు. లేకుంటే అప్పుల బాధతో మాకు ఆత్మహత్యలు చేసుకోవడమే శరణ్యమని వాపోతున్నారు.

సాగర్ ఎడమ కాలువ గండిపడిన ప్రాంతాన్ని సందర్శించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ, ఆగస్టు 02 (నిజం చెపుతాం)

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం వద్ద ఉన్నటువంటి ఎడమ కాలువ కు భారీగా గండిపడటంతో దాదాపు 1000 ఎకరాలకు పైగా వరి పొలాలు నీటమునుగాయి. ఈ సందర్భంగా భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఎడమ కాలువ వద్ద గండిపడిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ భారీ వర్షాలకు పాలేరు రిజర్వాయర్ నుండి బ్యాక్ వాటర్ ఎడమ కాలువకు వస్తుండడంతో పైనుంచి నాగార్జునసాగర్ వాటర్ కూడా వస్తుండడంతో ఈ భారీ వరద తాకిడికి ఈ భారీ గండి పడిందని మరో రెండు రోజులలో ఈ వరద ఉధృతి తగ్గిన వెంటనే కాలువ గండి పడిన ప్రాంతాన్ని యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించడం జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదని నష్టపోయిన రైతులకు ప్రభుత్వంతో మాట్లాడి ప్రతి రైతుకి ప్రభుత్వం నుండి నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుందని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాగిత రామచంద్రపురం గ్రామ ప్రజల రైతులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి వద్ద తమ బాధను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాలేరు వాగు ఉధృతకి కిష్టాపురం గ్రామంలో భారీ నష్టం చేకూర్చింది....

అనంతగిరి,సెప్టెంబర్ 02(నిజం చెపుతాం న్యూస్)

సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం కిష్టాపురం గ్రామంలో పాలేరు వాగు ఉధృతికి ఇండ్లలోకి భారీగా నీళ్లు చేరుకొని బియ్యం,నిత్యావసర సరుకులు,వంట సామాగ్రి,బట్టలు,ఫ్రిజ్లు ,బీరువాలు తదితర వస్తువులన్నీ నీట మునిగినాయి,సుమారు 200 కుటుంబాలకు తినడానికి తిండి లేక, కట్టుకోవడానికి బట్టలు లేక అభయహస్తం కోసం ఎదురుచూస్తున్నారు, జరిగిన నష్టానికి ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు

భారీ వర్షాలకు కూలిపోయిన పూరీ ఇల్లు పరిశీలిస్తున్న తహసిల్దార్

పెన్ పహాడ్ సెప్టెంబర్ 2 నిజం చెపుతాం:

భారీ వర్షాలకి కూలిపోయిన ఇల్లును పరిశీలిస్తున్న తాసిల్దార్ ధారావత్ లాలు నాయక్ అనంతారం గ్రామానికి చెందిన మామిడి వెంకటేశ్వర్లు ఇల్లును సోమవారం తాసిల్దార్ కూలిపోయిన ఇల్లు పరిశీలించి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తామని ఇల్లు వర్షానికి పూర్తిగా ఇల్లు కూలిపోయిన సమాచారాన్ని పై అధికారులకు తెలియపరుస్తామని ప్రభుత్వం నుండి సహకారాలు అందుతాయని ఆయన అన్నారు శనివారం కురిసిన భారీ వర్షానికి రాత్రి తెల్లవారుజామున కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో ఒక్కసారిగా నాలుగు గంటలకు గుండెలు అలికేలా మట్టి గోడలు కూలిపోయినది పెద్ద శబ్దం రావడంతో ఒక్కసారిగా కుటుంబ సభ్యులందరూ మేల్కొని బయటికి వెళ్ళినారు ఆ నిరుపేద కుటుంబం తెల్లవారుజామున కురుస్తున్న వర్షం లో రోడ్డున పడినది వర్షంలో ఆరుబయట నిలుసున్నారు పెద్ద పెను ప్రమాదం తప్పడంతో వారు గ్రామ ప్రజల ముందు బోరున విలపించినారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు పూరి గుడిసెలో నివాసం ఉంటున్న ఈ కుటుంబానికి సహాయ సహకారాలు అందించి ప్రభుత్వ ఇల్లు నిర్మించాలని కుటుంబ సభ్యులు ప్రజాపాలకులను ప్రభుత్వ అధికారులను వేడుకుంటున్నారు...

నిల్వ నీటిని తీసివేయడం వలన పంటలను సంరక్షించుకోవచ్చు

పెన్ పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 2 నిజం చెబుతాం:

నీటి నిల్వ తీసివేయడం వలన పంటలను సంరక్షించుకోవచ్చునని బుధవారం పెన్ పహాడ్ మండలంలోని మాచారం గ్రామంలో వివిధ పంటలను పరిశీలించినట్లు కే. వి. కే – గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ. కిరణ్ తెలిపారు. పత్తి, కంది, మిరప, ఉద్యాన పంటల్లోసాగు చేసిన చెలకల్లో వర్షపు నీరు నిలిచింది. దీంతో వేసిన పంటలు దెబ్బతినే అవకాశం ఉంది. కొన్ని జాగ్రత్తలు పాటించినైట్లైతే పంటలు నష్టపోకుండా కాపాడుకోవచ్చు అని కే.వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్ తెలిపారుపత్తి వేసిన నల్లరేగడి నేలల్లో నీరు ఎక్కువ రోజులు నిలవడం, వర్షాలు పూర్తిగా తగ్గాక పత్తి పంట త్వరగా కోలుకోవడానికి పొటాషియం నైట్రేట్(13–0–45) లేదా 2 శాతం యూరియా లేదా 19:19:19 వంటి పోషక ఎరువులను 10 గ్రాములు లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు ఆకులు పూర్తిగా తడిచే విధంగా పిచికారీ చేయాలి. వర్షాలు ఆగిన వెంటనే పైపాటుగా ఎకరానికి 20 కిలోల యూరియా, 10 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయాలి. ఈ కార్యక్రమంలో కే.వి.కే క్షేత్ర సహాయకుడు జీ. సంతోష్, రైతులు పెరమల్లు, కురుమ సాయి బొల్లకం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కళమ్మ కుటుంబానికి 10000 ఆర్థిక సాయం అందజేత

తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 02 నిజం చెపుతాం

నాగారం మండల పరిధిలోని పేరబోయిన గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గండమల్ల లక్ష్మయ్య సతీమణి గండమల్ల కలమ్మ ఇటీవల అనారోగ్యం తో మృతిచెందారు. సోమవారం పేర బోయినగూడెం గ్రామానికి చెందిన కోడి వారి కుటుంబ సభ్యులు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబలను పరామర్శించారు. ,10000 నగతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.పరామర్శించిన వారిలో కోడి ముత్తయ్య , వెంకన్న, శ్రీనివాస్ , సాహెబ్ హుసేను , గండమల్ల సుకుమార్, తదితరులు ఉన్నారు.

తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ముప్పుకు గురైన ప్రాంతాన్ని సందర్శించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ, సెప్టెంబర్ 02 (నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్రంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన నల్లబండగూడెం వద్ద పాలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో నేషనల్ హైవే 69 తెగిపోవడం జరిగింది. ఈ సందర్భంగా భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మరియు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ కలిసి ముప్పుకు గురైన బ్రిడ్జిని సందర్శించి మంత్రి మాట్లాడుతూ. మరో రెండు రోజులపాటు వర్ష సూచన ఉన్నందున ప్రజల అప్రమత్తంగా ఉండాలని విజయవాడకు వెళ్లే ప్రయాణికులు నార్కెట్ పల్లి నల్లగొండ మిర్యాలగూడ వయా గుంటూరు మీదుగా వెళ్లాలని తొందరలోనే నేషనల్ హైవే వారితో మాట్లాడి బ్రిడ్జి వెంటనే చేయించి రాకపోకలను కొనసాగించాలని అధికారులకు తెలియజేశారు. అలాగే ప్రయాణికులు పోలీస్ అధికారులకు స్థానిక అధికారులకు సహకరించాలని తెలియజేశారు.

సూర్యాపేట జిల్లా సమీక్ష సమావేశం లో సీఎం రేవంత్ రెడ్డి...

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 నిజం చెపుతా%శీ% న్యూస్

జిల్లా లో జరిగిన పంట, ఆస్తి నష్టం వివరాలు అడిగి తెలుసుకున్న సీఎం..

సాగర్ ఎడమకాలువ తెగడం వల్ల జరిగిన పంట నష్టం పైన ఆరా తీసిన ముఖ్యమంత్రి..సూర్యాపేట జిల్లా లో 30 సెంటిమీటర్ల అతి భారీ వర్షం పడింది...అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉన్నారు...పంట, ఆస్తి నష్టం పైన అధికారులు ప్రాథమిక నివేదిక ఇచ్చారు...ప్రభుత్వం నిరంతరం మంత్రులు,ప్రజాప్రతినిధులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచాం...ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు...ఖమ్మం,నల్లగొండ పరిస్థితి పైన ప్రధాని మోదీ, అమిత్ షా,రాహుల్ గాంధీకి వివరించి సాయం కోరాను...వర్షాల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు 5 లక్షల పరిహారం..పశువులు చనిపోతే 50 వేల సాయం..పంట నష్టం జరిగితే ప్రతి ఎకరానికి పదివేల సాయం...ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు..సూర్యాపేట కలెక్టర్ కు తక్షణ సాయంగా ఐదు కోట్లు..పాఠశాల సెలవులపైన జిల్లా కలెక్టర్ల కు నిర్ణయాధికారం..వరద బాధితులకు సాయం చేయడానికి ముందుకు వచ్చిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడికి ధన్యవాదాలు...అమెరికా లో ఉండి ఒకాయన ట్విట్టర్ లో పెడుతున్నాడు..ఒకాయన ఫాంహౌస్ లో ఉన్నాడు...వరద సమయంలో బురద రాజకీయాలు వద్దు...బెయిల్ కోసం 20మంది ఎమ్మెల్యేలతో ఢిల్లీ వెళ్తారు కానీ వరద బాధితులను పరామర్శించరు.మంత్రులంతా క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు.మూడు రోజుల నుంచి నిద్ర లేకుండా నేను సమీక్ష చేస్తున్న...వరదల సమయంలో కేంద్రం వైపు చూడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎస్ డి ఆర్ ఎఫ్ ను ప్రారంభించుకుంటున్నం...జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి ప్రధాన మోదీ ని ఆహ్వానించాం...రాష్ట్రంలో ఐదు వేల కోట్ల నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా వస్తున్నాయి...తక్షణమే కేంద్రం రెండు వేల కోట్లు కేటాయించాలని కోరుతున్న...కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్రానికి నిధులు తీసుకువచ్చేందుకు పని చేయాలి...రాజకీయాలకు ఇది సమయం కాదు...

రుణమాఫీ కాలేదని రైతుల్లో గందరగోళం

పెన్ పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 2 నిజం చెబుతాం:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన రైతు రుణమాఫీ పథకం గందరగోళంగా మారింది రెండు లక్షల రుణమాఫీ రాలేదని కొంతమంది లక్షలు లోపు మాఫీ కాలేదని కొంతమంది రైతుల పరిస్థితి గందరగోళంగా మారింది సాంకేతిక కారణాలు అధికారుల తప్పిదాల వల్ల అర్హులైన రైతులు తమకు రైతు రుణమాఫీ కాలేదంటూ బ్యాంకులు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు వ్యవసాయ శాఖ అధికారులు కానీ బ్యాంకర్లు గాని రైతు రుణమాఫీ జాబితాలో పేర్లు మిస్ కావడానికి గల కారణాలను స్పష్టంగా చెప్పలేకపోతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం విడుదల చేసిన నియమావళి ప్రకారం తాము రుణమాఫీకి అర్హులైన తమకు ఎందుకు రుణమాఫీ కాలేదని రైతులు అడుగుతున్న ప్రశ్నలకు బ్యాంకర్లు వ్యవసాయ అధికారులు స్పష్టమైన సమాధానం చెప్పలేక తమకు ఏమి తెలియదని పై నుండి వచ్చిన జాబితా అనే చేస్తున్నామని చెబుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు 30 వేల రూపాయల నుండి లక్ష రూపాయల లోపు రుణాలు తీసుకున్న పలువురు రైతులకు వివిధ బ్యాంకులలో రుణాలు మాఫీ కాలేదు బ్యాంకుల ఎదుట రైతుల ఆందోళన రుణమాఫీ జాబితాలో తమ పేర్లు లేవంటూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలు బ్యాంకుల ఎదుట రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు బ్యాంకర్లు ప్రభుత్వ అధికారులకు పంపిన నివేదికలో తప్పులు ఉన్నాయని అందువలన కొంతమంది రైతుల పేర్లు రాలేదని బ్యాంకుల ముందు ధర్నాలు రోడ్లపై గొడవలు చేస్తున్నారు కొంతమంది రైతులు రుణాలు తీసుకున్న తరువాత బ్యాంకు నిబంధనలు ప్రకారం ప్రతి సంవత్సరం రుణాలను రెన్యువల్ చేసుకున్నామని రైతులు చెప్పారు అయినా తన పేర్లు రుణమాఫీ జాబితాలో లేకపోవడంతో తాము తీవ్రంగా నష్టపోయామని తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు ఇటీవల కొద్ది రోజుల క్రితం సూర్యాపేట జిల్లా మునగాల మండలం రేపాల కెనరా బ్యాంకు ఎదుట రైతులు పురుగుల మందు డబ్బాలను చేతపట్టుకుని ఆందోళన చేసిన విషయం విద అధికారుల నిర్లక్ష్యం వల్ల తమకు అన్యాయం జరుగుతుందని ప్రభుత్వం వెంటనే విచారణ చేసి తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు...

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి

నిజం న్యూస్ సెప్టెంబర్ 2 (ఎర్రగొండపాలెం ప్రతినిధి) ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలం త్రిపురాంతకంలో గ్రోమోర్ సెంటర్లో మండల కన్వీనర్ శ్రీ సింగారెడ్డి పోలిరెడ్డి ఆధ్వర్యంలో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం అన్నదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీ సింగారెడ్డి పోలిరెడ్డి మాజీ యంపిపి కోట్లసుబ్బారెడ్డి మాజి గ్రంధాలయాలు చైర్మన్ రాచగొర్లవెంకట పిచ్చయ్య చల్లా ఎల్లారెడ్డి సోసైటి ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి సచివాలయ కన్వీనర్ పాటిబండ్ల సుబ్రహ్మణ్యం మల్లికార్జున్ సర్పంచ్లు సంఘం అధ్యక్షుడు రంగబాబు సర్పంచ్లు రాజారావు కంచుపాటి వెంకటేశ్వర్లు మహిళా అధ్యక్షురాలు సరళకమారి ప్రచార కమిటీ అధ్యక్షుడు భవనం కాశీ రెడ్డి పాటిబండ్ల పెద్ద లింగయ్య నక్క రామారావు గారు బాలకోటిరెడ్డి మరియు ఎంపిటిసిలు వార్డు సభ్యులు పార్టీ కర్యకర్తలు నాయకులు అభిమానులు మొదలగు పాల్గొన్నారు

ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుక

జనసేన సైనికులతో కలిసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలలో ఎరిక్షన్ బాబు

నిజం న్యూస్ సెప్టెంబర్ 2 (ఎర్రగొండపాలెం ప్రతినిధి) ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం పట్టణంలోని బస్టాండ్ ఎదురు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా యర్రగొండపాలెం జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో యర్రగొండపాలెం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేనాని పవన్ కళ్యాణ్ కు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జనసైనికులకు కేకును తినిపించారు. కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రీ తోటమ్మ తల్లికి సారె..సమర్పణం

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)2-సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణంలో వేంచేసి ఉన్న ప్రసిద్ధ శ్రీ తోటమ్మ తల్లికి ఆదివారం తెలగపాలెం శ్రీరామ మందిరం కమిటీ సభ్యులు, భక్తులు అంగరంగ వైభవంగా మేళతాళాలతో, డప్పు వాయిద్యాలతో ,భక్తి శ్రద్ధలతో సారె సమర్పించారు. ఈ సందర్భంగా ఉదయం 8గంటల కు అమ్మవారికి సారె,నైవేద్యం పసుపు కుంకుమలు, సుగంధ ద్రవ్యాలు తీసుకొని ఊరేగింపుగా అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కోలాట ప్రదర్శన, అమ్మవారి వివిధ అలంకరణ వేషధారణతో నిర్వహించి భక్తులను ఆకట్టుకున్నాయి.

ముంపు ప్రాంతాన్ని పరిశీలించిన పొన్నూరు ఎమ్మెల్యే

నిజం న్యూస్(పొన్నూరు ప్రతినిధి)2-సెప్టెంబర్

గుంటూరు జిల్లాపొన్నూరు పట్టణం డివిసి కాలనీ ఏడవ వార్డు లో వరద ముంపుకు గురి అయిన ఇళ్లను పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సోమవారం పరిశీలించారు. బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పట్టణంలో మోకాటి లోతు నీళ్లలో పర్యటించారు. ప్రజలను ఆదుకుంటామని భయపడాల్సిన పని లేదని ఆయన భరోసా ఇచ్చారు. శాసన సభ్యులు వెంట పోన్నూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పంట పొలాలను పరిశీలించిన వైసిపి బృందం..

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)2-సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు ప్రాంతంలోని జి బి సి రోడ్డు కట్టెంపూడి శివారు భారీ వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను సోమవారం పొన్నూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వ యకర్త అంబటి మురళీకృష్ణ ఆ పార్టీ నాయకు లు రైతులతో కలిసి పరిశీలించారు. రైతులను కలిసి పంట నష్టం ఎంత జరిగిందని అడిగి తెలుసుకున్నారు. పంట నీటమునిగి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 20 వేలు చొప్పున నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు.

స్వర్గీయ యోగినాటి కోటయ్య 34వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు..

నిజం న్యూస్ సెప్టెంబర్ 2 (ఎర్రగొండపాలెం ప్రతినిధి)ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం పట్టణంలో వేగినాటి కోటయ్య సేవలు తరతరాలకు ఆదర్శం – అయన ఆశయాలను కొనసాగిద్దాం : ఎరిక్షన్ బాబు

యర్రగొండపాలెం పట్టణంలో స్వర్గీయ వేగినాటి కోటయ్య వర్ధంతి సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వేగినాటి కోటయ.గృహంలో వారి చిత్రపటానికి ఎరిక్షన్ బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలో ఎరిక్షన్ బాబు కోటయ్య కు అభిమానులు, కూటమి నాయకులు భారీ ర్యాలీగా వేగినాటి కోటయ్య విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

అనంతరం పట్టణంలోని పంచాయతీ కార్యాలయంలో వేగినాటి కోటయ్య వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. సభ అనంతరం ర్యాలీగా బయలుదేరి ప్రభుత్వ ఆసుపత్రిలో

పెషేంట్లకు పండ్లు, బట్టలు పంపిణి చేశారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఎరిక్షన్ బాబు మొక్కలను నాటారు. ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... స్వర్గీయ వేగినాటి కోటయ్య మరణించి 34 సంవత్సరాలైన ఇప్పటికి ఆయనను ఈ ప్రాంతం తలచుకుంటుంటే ఈ ప్రాంత అభివృద్ధికి వేగినాటి కోటయ్య సేవలు గుర్తుచేసుకోవచ్చని తెలిపారు. వేగినాటి కోటయ్య ఆశయాలను కొనసాగిస్తామని ఎరిక్షన్ బాబు తెలిపారు.వేగినాటి కోటయ్య వర్ధంతి కార్యక్రమంలో. యోగినాటి కోటయ్య కుమారుడు శ్రీను యర్రగొండపాలెం. నియోజకవర్గ టీడీపీ నాయకులు, సీనియర్ నాయకులు కాకర్ల కోటయ్య . సెనగ నారాయణరెడ్డి బోగోలు సుబ్బారెడ్డి. కామేపల్లి వెంకటేశ్వర్లు . మాజీ జెడ్పిటిసి మంత్ర నాయక్ .ై బాలా త్రిపుర సుందరీ దేవి మాజీ టెస్ట్ బోర్డ్ చైర్మన్ గొల్ల సుబ్బారావు. మండల పార్టీ అధ్యక్షుడు చేకూరు సుబ్బారావు.మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బోడా చిన్న వీరయ్య . వెంకటాద్రిపాలెం సర్పంచి శ్రీశైలపతి నాయుడు.టిడిపి పార్టీ గిరిజన అధికార ప్రతినిధి చెవుల అంజయ్య కోటయ్య అభిమానులు కూటమి నాయకులు భారీగా పాల్గొన్నారు

వై.యస్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురం సెప్టెంబర్ 2(నిజం చెపుతాం ప్రతినిధి) : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు స్వర్గీయ డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రం ఆర్టీసీ కూడలి వద్ద ఉన్న వై.యస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయనతో పాటు మూడు మండలాలు, పురపాలక సంఘం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అంతా కలిసి వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించి జోహార్ వైయస్సార్, అమర్ రహే వైయస్సార్ అని పెద్ద యెత్తున నినాదాలు చేస్తూ దివంగత నేతను స్మరించుకున్నారు.

మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై.యస్.రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి అనీ, అనేకమైన ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి పేదవాళ్ల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయారని అందుకు నిదర్శనం నేటికి ఆయన మనల్ని విడిచి 15ఏళ్లు గడుస్తున్నా సరే ఇప్పటికీ ఆయన మనతోనే ఉన్నారు అన్న భావన ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా కలుగచేసారు అని గుర్తు చేస్తూ ఆయన ఖ్యాతిని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న అతి కొద్ది కాలంలోనే పరిపాలనకే వన్నెతెచ్చిన మహానాయకుడు వైయస్సార్ అని ఆయన పేర్కొన్నారు. రైతుల కోసం వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం, విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఫీజు రీయింబర్స్మెంట్ ఇలాంటి గొప్ప పథకాలను అమలు చేసిన ఘనత రాజశేఖర్ రెడ్డి గారికే

దక్కుతుందన్నారు. నాడు దేశంలోనే మొట్టమొదటి సారిగా ఉమ్మడి రాష్ట్రంలో ఆయన ప్రజా ప్రస్థానం పేరుతో పాదయాత్ర ప్రారంభించి చరిత్ర లిఖిస్తే ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్రెడ్డి తండ్రి బాటలోనే ప్రయాణించి ప్రజా సంకల్ప యాత్ర పేరుతో 3,648 కిలోమీటర్లు పాదయాత్ర చేసి తద్వారా అధికారం చేపట్టి ప్రజాసంక్షేమం కోసం నాడు తన తండ్రి రెండు అడుగులు వేస్తే తాను ప్రజా శ్రేయస్సు కోరి మరింత మేలు చేయాలని ఆకాంక్షించి నాలుగు అడుగులు ముందుకు వేసి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచి తండ్రికి తగ్గ తనయుడిగా నిలవడం జరిగింది అన్నారు. నేడు వైయస్ఆర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా కోట్లాది మంది ప్రజల మనసుల్లో ఎప్పటికీ ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారు అన్నారు. అలాంటి గొప్ప నాయకుడ్ని ప్రతిఏటా మనం తప్పక స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

అనంతరం సేవా కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ విగ్రహం వద్ద వందలాది మంది ప్రజలకు అన్నదాన కార్యక్రమంను వైసీపీ శ్రేణులతో కలిసి మాజీ ఎంఎల్ఏ నిర్వహించి తన చేతుల మీదగా ప్రజలకు బోజనాలు వడ్డించి వైయస్ఆర్ కు నిజమైన నివాళులు అర్పించుకున్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్ కొండపల్లి రుక్మిణి, మూడు మండలాల జడ్పిటిసిలు అలజంగి రవికుమార్, బలగ రేవతమ్మ, మామిడి బాబ్జి, ఎంపీపీలు మజ్జి శోభారాణి, బలగ శ్రీరాములు నాయుడు, గుడివాడ నాగమణి, వైస్ ఎంపీపీలు వెలిది సాయిరాం, బి రవికుమార్, సిద్ద జగన్నాథం, సూర్యనారాయణ, మూడు మండలాల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టి రాజు, బొమ్మి రమేష్, పాలవలస మురళీకృష్ణ మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, నియోజకవర్గ స్థాయి వైసిపి సీనియర్ నాయకులు పోల సత్యనారాయణ, బలగ నాగేశ్వరరావు, అంబటి కృష్ణం నాయుడు, తప్పిట ప్రసాద్, వి గురు రాజుతో పాటు పలువురు ముఖ్య నాయకులు, జీసీఎస్ కన్వీనర్లు గొర్లి మాధవరావు, బి వాసుదేవరావు, మూడు మండలాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పురపాలక సంఘం వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, ఇన్చార్జిలు, మాజీ ఏఎంసీ డైరెక్టర్లు, ఎక్స్ పిఎసిఎస్ చైర్మన్లు, ఎక్స్ సర్పంచులు, ఎక్స్ స్టేట్ డైరెక్టర్లు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి..

పి.జి.ఆర్.ఎస్ కు వచ్చిన అర్జీలను గడవు లోపు పరిష్కారం అయ్యేటట్టు చర్యలు తీసుకోండి.

అర్జీలను నాణ్యతగా పరిష్కరించండి.

ఆదోని సబ్ కలెక్టర్ (ఇంచార్జ్) విశ్వనాథ్

ఆదోని, సెప్టెంబర్:-02(నిజం చెబుదాం)

పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం – పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జిదారులను సంతృప్తిపరిచేలా చూడాలని సబ్ కలెక్టర్ (ఇంచార్జ్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశ్వనాథ్ పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం – పిజిఆర్ఎస్ లో స్థానిక ఎమ్మెల్యే పార్థ సారధి సబ్ కలెక్టర్ (ఇంచార్జ్) పాల్గొని డివిజన్లోని ఆయా మండలాల ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. .మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువు లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడాలన్నారు.మండలాల నుంచి వచ్చిన సమస్యలు కొన్ని. ఆదోని మండలం దొడ్డనకేరి గ్రామానికి చెందిన బి ఫహద్ సంబంధించి సర్వేనెంబర్ 19 నందు 9.80 ఎకరాల భూమి ఉండగా గతంలో 5.00 ఎకరాల భూమిని అమ్మకం చేయగా వారు అదనంగా

6.50 ఎకరాల భూమిలో సాగులో ఉన్నారు. ప్రభుత్వం తరఫున సర్వే చేయడానికి కూడా వారు సహకరించడం లేదు. 1.50 ఎకరాల భూమి ఆక్రమణకు గురైనది. దయతో విచారణ చేసి మా యొక్క భూమి హద్దులు చూపవలసినదిగా అర్జి సమర్పించుకున్నారు. పట్టణంలో 15వ వార్డు వైఎంకె నగర్ లో గత 20 రోజులుగా త్రాగునీరు రావడంలేదని నీరు రాకపోవడంతో ఇబ్బందులు ఉన్నాయని సమస్యను పరిష్కరించాలని 15వ వార్డు కాలనీవాసులైన లక్ష్మి, ఆసియా , నాగమ్మ, అర్జి సమర్పించుకున్నారు.రోడ్డు ఇరువైపులా ఉన్న డ్రైనేజీలపై కట్టడాలు కట్టడం ద్వారా వర్షపు నీరు రోడ్డుపై రావడం ద్వారా రోడ్డు దెబ్బతిని రవాణకు ఇబ్బందిగా ఉంది. విచారణ చేసి డ్రైనేజీలో నీరు పోయేటట్టుగా చర్యలు తీసుకోవాలని ఆదోని మండలం గనేకల్ గ్రామానికి చెందిన తాయప్ప, వీరస్వామి రామాంజనేయులు, ఉచ్చిరప్ప అర్జీ సమర్పించుకున్నారు.లి ఆదోని మండలం మండగిరి గ్రామానికి చెందిన మరాఠ నరసింహులు ఇచ్చే సంబంధించి సర్వే నంబర్ 189 పైకి 4.50 ఎకరాల భూమి ఉండగా ఆన్లైన్లో కేవలం 1.50 ఎకరాల భూమి మాత్రమే ఉన్నది మిగిలిన 3.00 ఎకరాల భూమిని విచారణ చేసి ఆన్లైన్ లో నమోదు చేయవలసినదిగా అర్జీ సమర్పించుకున్నారు.ఈ కార్యక్రమానికి కార్యాలయపు పరిపాలన అధికారి కే. వసుంధర, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వాయర్ వేణు సూర్య, శ్రీనివాస రాజు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సత్యవతి, డిఎల్పివో నూర్జహాన్, డి ఎల్ డి వో నాగేశ్వరరావు, గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఇంజనీర్ రవికుమార్,ఉప తహశీల్దారు పెద్దయ్య, వలి భాష, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు మత పెద్దలతో సమావేశం అయినా షకీల్ షఫీ

నిజం చొప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 02 :
నేడు రాష్ట్ర ముతవల్లి ల అసోసియేషన్ అద్యక్షులు ఆల్ హాజ్ కె.ఎం షకీల్ షఫీ ముఖ్య అతిధులు గా గుంతకల్ పట్టణముకు విచ్చేసి మత పెద్దలు, ముతవల్లిలు మ్యనేజింగ్ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు గుంతకల్ పట్టణం లో ని ముస్లింలకు ప్రార్థన చేయుటకు కొత్త మసీదులు శిథిలావస్థలో ఉన్న పాత మసీదులను ఆధునీకరణతో నిర్మించుటకు కృషి చేయాలని ఈ కమిటీల్లో నిర్ణయించారు.

చేబ్రోలు మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల..

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)2- సెప్టెంబర్
గుంటూరు జిల్లా,వరదకు గురై నీటమునిగిన చేబ్రోలు మండలం చేబ్రోలు గ్రామంలోని గొల్లపాలెం ఏరియాలోని పొలాలను ,పాతరెడ్డిపాలెం పాత పల్లె లో నీట మునిగిన ఇళ్లను నారాకోడూరు హైస్కూల్ వద్ద గల నీట మునిగిన ఇళ్లను సోమవారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. పాతరెడ్డి పాలెం గ్రామంలో గల కాలువకట్ట తెగి నీరు ఇళ్లలోకి చేరిన 16 కుటుంబాలకు చేయూత అందించిన ప్రెసిడెన్సీ స్కూల్ అధినేత వాసిరెడ్డి బన్ బాబు సహకారంతో 3 ఇళ్లు నీట మునిగి గోడలు కూలిన కుటుంబాలకు రూ.5 వేలు,16 కుటుంబాలకు 25 కేజీల బియ్యం బస్తాలను శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైలా వెంకట రామరాజు , తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అనంత లక్ష్మి నారాయణ, చేబ్రోలు మండల జనసేన పార్టీ అధ్యక్షులు చందు శ్రీరాములు మాజీ ఎంపీపీ, ఖాదర్ భాషా , చేబ్రోలు మండల నాయకులు , కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకొని బైక్ ర్యాలీ..

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)2- సెప్టెంబర్
గుంటూరు జిల్లా, రాధా రంగా మిత్రమండలి అధ్యక్షుడు, పొన్నూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు యన్నం నాయుడు ఆధ్వర్యంలో జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల హరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదేల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా చేబ్రోలు విజ్ఞాన కాలేజీ యూత్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. భారీ బైక్ ర్యాలీతో విజ్ఞాన కాలేజీ దగ్గర కేక్ కటింగ్ చేసి పలువురుకు పంచిపెట్టారు. జనసేన పార్టీ నాయకులు రాధా రంగా, మెగాఫ్యామిలీ అభిమానులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

ఘనంగావై.యస్ 15వ వర్ధంతి ..

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)2- సెప్టెంబర్
గుంటూరు జిల్లా, పొన్నూరు నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతి వేడుకలు ఘనంగా ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఆ పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు .పొన్నూరు రూరల్ మండలం మామిళ్ళపల్లి, తాడిపర్రు గ్రామాల్లో పొన్నూరు పట్టణం లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో, పొన్నూరు పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి డాక్టర్ వైయస్సార్ విగ్రహానికి,పట్టణంలోని 12వ వార్డులోని వైఎస్ఆర్ విగ్రహానికి, మార్కెట్ సెంటర్ లో గల డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి, 23వ వార్డు లో గల డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పొన్నూరు మండలం చింతలపూడి గ్రామంలో గల డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. పెదకాకాని చేబ్రోలు మండలాలలో వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబటి మురళీకృష్ణ మీడియాతో మాట్లాడుతూ వైయస్ఆర్ మూడక్షరాల పేరు మాత్రమే కాదు. కోట్లాది తెలుగు ప్రజల నమ్మకం. తెలుగు నేలపై వైయస్ఆర్ చెరిగిపోని జ్ఞాపకం,ప్రజాహిత పథకాలతో ప్రజల గుండెల్లో చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించుకుని ప్రతి ఒక్కరి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన మహానేత అని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు వైఎస్ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుక

నిజం న్యూస్(పొన్నూరు ప్రతినిధి)2- సెప్టెంబర్
గుంటూరు జిల్లా, పొన్నూరు రాధా రంగా మిత్రమండలి అధ్యక్షుడు, పొన్నూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు యన్నం నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కొణిదేల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పొన్నూరు పట్టణంలో సోమవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పొన్నూరు తెలగపాలెం శ్రీ రామ మందిరం దగ్గర నుంచి భారీ బైక్ ర్యాలీతో అంబేద్కర్ సెంటర్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర భారీ కేక్ కటింగ్ కట్ చేసి పలువురుకు పంచిపెట్టారు. పొన్నూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు రాధా రంగా, మెగాఫ్యామిలీ అభిమానులు, కూటమి శ్రేణులు జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు

చౌటుప్పల్,సెప్టెంబర్2 (నిజంచెపుతాం):
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా పర్యటన సందర్భముగా బందోబస్తు గురించి సోమవారం రాచకొండ కమిషనర్ సుదీర్ బాబు చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి ముఖ్యమంత్రి బందోబస్తును పర్యవేక్షించారు. సిబ్బందికి,అదికారులకు తగు సూచనలు జారీ చేశారు.మరియు గణేశ్ నిమజ్జనం గురించి మల్కాపురం చెరువును సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించినారు.వారి వెంట సిఐ మన్మధ రావు మరియు ఎస్ఐలు పాల్గొన్నారు.

భరించలేకపోతున్నాం నారాయణపురంలోని బయో డీజిల్ నుండి వచ్చే కంపు వాసనను..

నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ నాయకులు పేర రమేష్
రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం ,సెప్టెంబర్ 2,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం భరించలేకపోతున్నాము బయో డీజిల్ నుండి వచ్చే కంపు వాసన బూడిద,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పేర రమేష్.సంస్థాన్ నారాయణపురంలో ఏర్పాటుచేసిన బయో డీజిల్ కంపెనీ మొదటిగా కానుగు,గింజల నుండి సహజ సిద్ధంగా బయో డీజిల్ తీస్తామని చెప్పి ప్రస్తుతం వేరే విష పదార్థాలతో డీజిల్ తీస్తున్నారు.దీనివల్ల కంపెనీ నుండి విపరీతమైన భరించలేని కంపు వాసన చుట్టుపక్క ప్రాంతాలకు వస్తుందని ఆ కంపెనీ నుండి వచ్చే బూడిది పరిసరాలను అపరిశుభ్రంగా చేస్తుందని తెలియజేశారు.కంపెనీ వాసన వల్ల వృద్ధులు,చిన్న పిల్లలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని తెలియజేశారు.ఇప్పటికైనా కంపెనీ యాజమాన్యం తక్షణ చర్యలను చేపట్టి కంపెనీ నుండి దుర్వాసన,బూడిద రాకుండా చేయాలని డిమాండ్ చేశారు.

ఆరె బాలయ్య గౌడ్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన సాయి సత్య సోమా ట్రస్ట్ సభ్యులు

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 02(నిజం చెపుతాం)
యాదగిరిగుట్ట మండల పరిధిలోని రామాజీ పేటకు గ్రామానికి చెందిన ఆరె బాలయ్య గౌడ్ మంగళవారం రోజు అకాల మరణించారు.సాయి సత్య సోమా ట్రస్ట్ ఆధ్వర్యంలో బూడిద బిక్షయ్య గౌడ్ మాజీ శాసనసభ్యులురామాజీ పేట గ్రామంలో ఆరె బాలయ్య గౌడ్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి 5వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేసిన ట్రస్ట్ డైరెక్టర్ కోలా మహేష్ గౌడ్,ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు ఆరే స్వామి పలువురు నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

స్వామి రామానంద తీర్థను సందర్శించిన జిల్లా కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 02(నిజం చెపుతాం)
యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండల పరిధిలోని స్వామి రామానందతీర్థ ఇనిస్టిట్యూషన్ ను జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే సోమవారం సందర్శించారు.వృతి విద్యా కోర్సులలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. కోర్సులకు సంబంధించిన అంశాలను వారిని అడిగి తెలుసుకున్నారు. వృతి విద్యా కోర్సులను సద్వినియోగం చేసుకొని నైపుణ్యం సాధించాలని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థుల వసతి గృహాలలో వారికి అందిస్తున్న భోజన వసతి సౌకర్యాలను పరిశీలించారు. కలెక్టర్ వెంట బీబీనగర్ తహసిల్దార్ శ్రీధర్, పోచంపల్లి తహసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి,ఎం.పి.డి. ఓ భాస్కర రావు,మండల పంచాయితీ అధికారి, స్వామి రామానంద తీర్థ శిక్షణా అధికారి డాక్టర్ విహారి కృష్ణ,మీడియా ఇంచార్జీ వై.శ్రీనివాస్ చక్రవర్తి తదితరులు ఉన్నారు.

అనాధ ఆశ్రమానికి బియ్యం అందజేసిన రేణిగుంట పవన్ కళ్యాణ్ అభిమానులు

రాజాపేట,సెప్టెంబర్ 2(నిజంచెపుతాం)
రాజాపేట మండలం రేణిగుంట గ్రామానికి చెందిన ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభిమానులు ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని,సోమవారం రాయగిరి సమీపంలోని సహృదయ అనాధ ఆశ్రమానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అనాధాశ్రమం నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు.

పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

కండర క్షిణిత బాధితులకు అన్నదానం చేసిన పవన్ అభిమాని గంగాపురం సాయి గౌడ్

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్,సెప్టెంబర్ 2, (నిజం చెపుతాం)
నారాయణపురం మండలంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పవన్ కళ్యాణ్ వీర అభిమాని గంగాపురం సాయి గౌడ్,ఆధ్వర్యంలో కండర క్షిణిత బాధితులకు అన్నదాన చేయడం జరిగింది, అనంతరం కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు ఘనంగా నిర్వహించారు,
ఈ సందర్భంగా కండర క్షిణిత బాధితులు మాట్లాడుతూ మాలాంటి వారిని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదుకోవాలని అభిమానిగా కోరుతున్నాము,చీమ కరిచిన తీసుకోలేని పరిస్థితి మాది,తనకు తాను గా ఏపని చేసుకోలేని దుస్థితి ఇతరులపై ఆధారపడి జీవించే జీవన శైలి, మాలాంటి వారికి మీలాంటి వారు ఆంధ్రప్రదేశ్ లో కాకుండా అభిమానులుగా మా తెలంగాణలో ఉన్న బాధితులకు న్యాయం చేయాలని మిమ్మల్ని ఒక్కసారి కలవాలని వేడుకుంటున్న మన్నారు, అయిన అభిమానంగా చిరకాల కోరికగా కలవాలని ఆశిస్తూ మాకు మమ్ములను గుర్తించి అభిమానిగా అన్నదానం చేసిన సాయి గౌడ్ కి కృతజ్ఞతలు, మీరు ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని మీరు ఆంధ్రప్రదేశ్లో కాబోయే సీఎం కావాలని కోరారు.సామాజిక కార్యకర్త కవి కండర క్షిణిత బాధితులు కత్తుల బాలు,కండర క్షిణిత బాధితులు,పవన్ అభిమానులు అందే నరేష్,చిలివేరు శ్రీశైలం,లింగంపల్లి జంగయ్య తదితరులు పాల్గొన్నారు

ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

మాడుగుల పల్లి మండలం సెప్టెంబర్ 2 (నిజం న్యూస్)
మదనపల్లి మండలంలో మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు రాజశేఖర్ రెడ్డి చేసినటువంటి అభివృద్ధి పథకాలు ప్రజలను ఇప్పుడు గుర్తుండేలా ఉన్నాయని విలేకరుల సమావేశంలో మాడులపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ మాట్లాడారు సిద్ధార్థ రెడ్డి మంత్రాల వెంకట్ రెడ్డి సతీష శ్రీను వెంకట్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

నిస్సహాయులకు సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- నష్టపరిహారం అందజేసిన ప్రభుత్వ విప్

వేములవాడ, సెప్టెంబర్ 2(నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లో ఆదివారం ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల వల్ల గసికంటి ఎల్లవ్వ కు చెందిన ఇల్లు కూలిపోగా సోమవారం ప్రభుత్వం తరపున 50,000 రూపాయల చెక్కును ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆదివారం కురిసిన వర్షాల వల్ల ఇల్లు కూలి పోయిందని కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి చెప్పగానే నేడు ఆర్థిక సహాయం ప్రభుత్వం ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. పేదలకు ఎక్కడ ఇబ్బంది తలెత్తిన ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతల స్వీకరించిన నాటి నుంచే నిస్సహాయులకు సహాయం అందించడమే లక్ష్యంగా మా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు..ప్రజా పాలనలో ప్రజలు చెప్పేది వింటుంది ప్రభుత్వం, ప్రజలకు కష్టాలు వచ్చినప్పుడు ఈ ప్రభుత్వము అండగా ఉంటుందన్నారు. ఇచ్చిన మాటకు అనుగుణంగా ఆర్థిక సహాయం అందజేస్తూ మేమున్నామని భరోసా కల్పిస్తున్నామని తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా నిన్నటి నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉందని వర్షాల వల్ల తెగిపోయిన రోడ్లను, చెరువులను, కుంటలను బ్రిడ్జిలను యుద్ధ ప్రతిపాదికన మరమ్మత్తులు చేపట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. నిన్నటి రోజున నిమ్మపల్లిలోని మూలవాగు, వెంకట్రావుపేట, మామిడిపల్లి గ్రామాలలో వరద ఉధృతిని పరిశీలించడం జరిగిందని జిల్లా అధికార యంత్రం ప్రభావిత ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తుందని ఇండ్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కింద సహాయ అందజేస్తుందన్నారు. వేములవాడ పట్టణంతోపాటు నియోజకవర్గ పరిధిలో ఇల్లులేని వారికి ఇళ్ల నిర్మాణానికి బిసి లకు 5లక్షలు ఎస్సీ,ఎస్టీలకు లక్షలకు సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు . పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉంటుందని అన్నారు.

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల కూలిపోయిన ఇండ్లను పరిశీలించిన ప్రభుత్వ విప్

చందుర్తి సెప్టెంబర్ 2(నిజం న్యూస్): గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన నేరళ్ళ సరోజన, మల్యాల రాజేశం ఇండ్లు కూలిపోగా సోమవారం ప్రభుత్వ విప్ , వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పరిశీలించారు.. ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని హామీ ఇచ్చారు...అనంతరం లింగంపేట గ్రామంలోని గురునాథం చెరువు అలుగు దుంకి వరద ఉధృతిని పరిశీలించారు.. సనుగుల గ్రామంలో వరద ఉధృతికి కోతకు గురైన రోడ్డును, పొలాలను పరిశీలించారు.. రోడ్డు మరమ్మతులు చేపట్టవలసిందిగా అధికారులకు ఆదేశాలు చేశారు...అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, కరెంటు స్థంభాలను, వైర్లను, విద్యుత్ పరికరాలను తాకరాదని సూచించారు. చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్ళద్దని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. పురాతన ఇళ్లలో ఉన్నవారు సురక్షితమైన ప్రాంతాలకు వెళ్ళాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం ఆయా జిల్లాల కలెక్టర్లకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. వరద ఉధృతిని ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు... వరద ఉధృతి కారణంగా నష్టపోయిన రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని తెలిపారు.. నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని తెలిపారు..

ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

కరీంనగర్ సెప్టెంబర్ 2(నిజం చెపుతాం) అభిమాన కథానాయకుడు పవర్ స్టార్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా కరీంనగర్ లో టీం పీఎస్ పికే కరీంనగర్ ఇన్చార్జ్ బుర్ర అజయ్ బబ్లు గౌడ్ ఆధ్వర్యంలో కట్టరాంపూర్ లోని నిరాశ్రయుల ఆశ్రమ కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగుల అవసర నిమిత్తం కూర్చోవడానికి చేరు లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని వారికి కుర్చీల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అఖిలభారత సాయి ధరంతేజ్ యువత అధ్యక్షులు కాస రాజు, కొమ్ముల కరుణాకర్ లడ్డు, కిసాన్ నగర్ కొండూరి వికాస్, సాయిరాజ్, పింటూ సాయికిరణ్, సాయి జశ్వంత్, గాలి పెల్లి కుమార్, కందుకూరి శివకుమార్, పుప్పాల అన్వేష్ రెడ్డి. పాల్గొన్నారు

లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన కౌన్సిలర్ ఎండి.సలీం.

నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 (నిజం న్యూస్) జిల్లా కేంద్రంలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నా నేపథ్యంలో నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలో గల ఏడవ వార్డ్ లోని లోతట్టు ప్రాంతాలైన భివండీకాలనీ, గాయత్రీ నగర్,అశోక్ నగర్ లలో ఆదివారం వార్డ్ కౌన్సిలర్ ఎండి. సలీం పర్యటించారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కాలనీలలో వర్షనీరు చేరడం తో ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతమైన భివండీ కాలనీలో సింగారం గుట్టల ప్రాంతం నుండి నీటి ప్రవాహం కాలనీ గుండా క్రిందికి ఉధృతంగా ప్రవహిస్తూ,పాక్షికంగా వర్షనీరు ఇండ్లలోకి చేరడంతో వారిని ఇతర సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. వర్షాలకు పలు ఇండ్లలో విద్యుత్ ఎర్తింగ్ సమస్యలు రావడంతో విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి అప్పటికప్పుడే సరి చేయించారు. మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తాను, మరియు మున్సిపల్ అధికారులు ఎల్లవేళలా ప్రజలకు,అందుబాటులో ఉంటామని,సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకోని రావాలని ప్రజలకు సూచించారు. వార్డ్ పరిశీలించిన వారిలో మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ జి, శానిటరీ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, వార్డ్ ఆఫీసర్లు ఎండి. ఖుద్దుస్, ఆప్సర్ పాషా తదితరులు ఉన్నారు.

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

- ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 24/7 పోలీస్ కంట్రోల్ రూమ్ కి కు కాల్ చేయాలి

నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 (నిజం న్యూస్)జిల్లాలోఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల వలన జిల్లాలోని కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరియు వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉధృతంగా నీరు ప్రవహిస్తున్నందున జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండి అవసరమైన చోట ప్రజలకు సేవలు అందించాలని ఎస్పీ టెలి కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులకు సూచించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న నిరు రోడ్లపైకి ప్రవహిస్తున్నందున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ప్రజలు, యువకులు, పిల్లలు సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు,వాగులు,నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున 24ఐ7 అందుబాటులో ఉండేవిధంగా జిల్లా పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉందని, ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి, కంట్రోల్ రూమ్ కి 8712670399 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిధిలో ఉధృతంగా ప్రవహిస్తున్న నీరు రోడ్లపైన, వంతెనల పైన, అలుగు పారుతున్న తదితర ప్రాంతాల వద్ద జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్నారన్నారు.

ఆర్యవైశ్యుల పూజా కార్యక్రమానికి హాజరైన పరమేశ్వర్ రెడ్డి

- ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పాలాల అమావాస్య కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 2, (నిజం న్యూస్) ఉప్పల్ లోని నల్ల పోచమ్మ దేవాలయం వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. సంఘం ప్రతినిధులతో కలిసి పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం కూడా జరిగింది. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘము అధ్యక్షులు బిక్కుమళ్ల సుధాకర్,బిక్కుమళ్ల అంజయ్య గుప్తా,బిక్కుమళ్ల దయాకర్ పాలడుగు లక్ష్మణ్ , విశ్వనాధం , కాసం చంద్రయ్య పాలడుగు సంపత్ , దచా రాకేష్ తదితరులు పాల్గొన్నారు

కుండపోత వర్షంలోనూ నిరంతర విద్యుత్ సేవలు

- ఉప్పల్ విద్యుత్ ఉద్యోగుల సేవలను సీఎం మెచ్చడంపై హర్షం వ్యక్తం చేసిన పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 2 (నిజం న్యూస్) సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో రెప్పపాటు కూడా అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అవుతుంది. ఉప్పల్ నియోజకవర్గం, ఉప్పల్ లోని కల్యాణపురి ఫీడర్ లో కుండపోత వర్షంలోనూ ప్రాణాలకు తెగించి విద్యుత్ ఉద్యోగులు పని చేసిన తీరును సీఎం రేవంత్ రెడ్డి మెచ్చారు. ఇదే తరహాలో సేవలు అందిస్తూ నిరంతర విద్యుత్ సరఫరా చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కోరారు.

ఉపాధి కోల్పోయిన బాధితులకు అండగా ఉంటా కర్రోల్ల స్వప్న భాస్కర్

నిజం న్యూస్ గోపాల్పేట్ గోపాల్పేట గ్రామ ప్రజలకు నేనున్నా అంటూ భరోసానిచ్చిన శ్రీ కర్రోల్ల స్వప్న భాస్కర్ గ్రామంలో ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షాల కారణంగా పలు ఇండ్లు కూలిపోవడం జరిగింది అలాంటి నిరుపేదలకు తన సొంత ఖర్చులతో వారికి భోజనాలు మరియు వారు ఉండేటందుకు నివాసం కల్పించేందుకు కృషి చేస్తున్నారు గ్రామంలో ఎవరు చనిపోయిన తన వంతు సహాయంగా ప్రతి ఒక్కరికి 5000 రూపాయలు ఇచ్చి ఆదుకుంటున్నారు నిరుపేదల సహాయం ఎప్పటికీ గుర్తుండిపోయే విధంగా కృషి చేస్తున్నందుకు స్వప్న భాస్కర్ గారికి పలువురు అభినందిస్తున్నారు నిరుపేదలకు ఎప్పుడు అండగా ఉంటానని కర్రోల్ల స్వప్న భాస్కర్ తెలియజేశారు

జిల్లాలో పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్

వనపర్తి బ్యూరో 03 సెప్టెంబర్ (నిజం న్యూస్) : జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (సెప్టెంబర్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 2 (నిజం న్యూస్) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మున్సిపల్ పట్టణ కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య శ్రీ పథకం, వ్యవసాయ అభివృద్ధికి నూతన ప్రాజక్టులు , కాలువలు , గొలుసు కుట్టు చెరువులు కుంటల పునరాభివృద్ధి అమలు చేసి రాష్ట్రాన్ని అన్నపూర్ణగా తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీచుపల్లి యాదవ్ , పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు , మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ , జిల్లా సీనియర్ నాయకులు బోయేజ్, మాజీ జెడ్పిటిసి పీజే బాబు , వేముల శ్రీనివాస్ రెడ్డి , కృష్ణారెడ్డి , మాజీ సర్పంచ్ సాక బాలనారాయణ , కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి , మాజీ వార్డు సభ్యులు సుభాష్ , జెసిబి రాముడు , బాదం వెంకటేశ్వర్లు , ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి , బిసి పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు యాదవ్ , రాములు యాదవ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ నియోజకవర్గ ఇండస్ట్రియల్ సమస్యల పై టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల రెడ్డి ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 2(నిజం న్యూస్) తెలంగాణ రాష్ట్ర టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నియోజకవర్గానికి చెందిన ఇండస్ట్రియల్ ఏరియాలో నెలకొన్న సమస్యల గురించి చర్చించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన నిర్మల జగ్గారెడ్డి తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే ఉప్పల్ ,చర్లపల్లి , నాచారం మల్లాపూర్ , కుషాయిగూడ ఇండస్ట్రియల్ ఏరియాలో పర్యటిస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాలాల అమావాస్య కాలభైరవ స్వామి ఆలయంలో పూజలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 2, (నిజం న్యూస్) ఉప్పల్ హెచ్ఎండిఎ లే అవుట్ బాగాయత్ నందు స్వయంభుగా వెలసిన కాలభైరవ స్వామి ఆలయంలో పాలాల అమావాస్య సందర్భంగా విశేష పూజలు కాలభైరవ స్వామి హెూమం జరిగాయి, శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుని గుమ్మడి వత్తులను ముట్టించి ప్రదక్షిణాలు చేసి విశేష పూజలు హెూమాల్లో పాల్గొని భక్తిని చాటుకున్నారు, అనంతరము పురోహితులు భక్తులకు తీర్థ ప్రసాదములు ఆశీర్వాదం అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ భక్తులకు అన్నప్రసాదన్ని ఏర్పాటు చేశారు,

భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఏదుల మండలం ఎమ్మార్వో మల్లికార్జున్

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1రేవల్లి మండలంలో అన్ని గ్రామాలలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బడికి వెళ్లే విద్యార్థులకు, వివిధ వృత్తి ఉద్యోగాలు చేసుకునేవారికి మరియు కూలీలకు తీవ్ర అంతరాయం కలిగింది. ముఖ్యంగా మట్టి మిద్దెలలో ఎవరు ఉండకూడదు. పాత కరెంటు స్తంభాలను ఎవరూ తాకరాదు. ముఖ్యంగా పిల్లలను చెరువుకు, చేపలు పట్టడానికి వెళ్లకుండా చూసుకోవాలి" అని సూచించారు. ప్రజలు ఎవ్వరు బయటికి రాకూడదని విజ్ఞప్తి చేయడం జరిగింది.

రోడ్డు విస్తీర్ణకు కొలతలు చేపట్టిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 2, (నిజం న్యూస్) బోడుప్పల్ నుండి చెంగిచర్ల వెళ్లే ప్రధాన రహదారి, చెంగిచర్ల జలమండలి నుండి బొల్లిగూడెం యొక్క రోడ్డు విస్తీర్ణ కొలతలను పరిశీలించిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ . ఈ కార్యక్రమం లో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది మరియు కార్పొరేటర్లు చందర్ గౌడ్, కిరణ్ కుమార్ రెడ్డి, జంగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో ప్రతేక పూజలు,అన్న ప్రసాద వితరణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 2, (నిజం న్యూస్) ఉప్పల్ శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో శ్రావణ మాస అమావాస్య చివరి సోమవారం సందర్భంగా శ్రీ మహామ్మాయి దేవి ప్రత్యేక అలంకరణ అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి,రాజు గొపాల్ చారి,పల్లెర్ల గోపి,చోల్లెటి బ్రహ్మ చారి,శ్రీ నివాస్,శ్రీ ధర్, గౌతమ్,శమిర్ పేట హనుమంతు రెడ్డి,మందుముల అంజిరెడ్డి, గుజ్జల నర్సింహ రెడ్డి,మమిడ్ల బాల్ రాజు, సురేష్,నర్సింహ చారి, మహేష్ చారి,ప్రకాశ్,గడ్డం పాపి రెడ్డి, అనిల్ రెడ్డి,రాం ప్రకాష్, రాజు,తురయి దాస్, మహేష్, రమేష్ చారి,గుముడెల్లి క్రిష్ణ, సంతొష్,సాయి,నర్సింగ్ రావు, మల్లేశ్,సుత్తి రెడ్డి,పాపయ్య గౌడ్, శివ కుమార్,ముదిగొండ రవి, అంజిరెడ్డి,కృష్ణ,చారి,శ్రీనివాస్ రావు, బాల్ రాజు, కృష్ణ, మొహన్, క్రిష్ణ రెడ్డి,పసుపు నెటి రమేష్,పవన్ కుమార్,వెంకటేశ్,భవాని శంకర్, సాయిరాం,సంతోష్,తదితర భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

స్థానిక ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగులకు,ఉద్యోగ అవకాశాలు కల్పించాలి హైకోర్టు

రామగుండం సెప్టెంబర్ 2,నిజం న్యూస్ రామగుండం రీజియన్ పరిధిలోని ఓపెన్ కాస్టులకు అనుబంధంగా ఉన్న ఓబీ కంపెనీలలో 80% స్థానిక,ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాల్సింది పోయి, ఇతర రాష్ట్రాల నుండి 80% స్థానికేతరులును తీసుకొని స్థానికులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడంలో సింగరేణి యాజమాన్యం మరియు ఓబీ కంపెనీలు నిర్లక్ష్యం చేస్తున్న తరుణంలో.. గౌరవ హైకోర్టును ఆశ్రయించిన మద్దెల దినేష్. హైకోర్టు సినియర్ అడ్వకేట్ ఏ. రవీందర్ రెడ్డి,మరియు అడ్వకేట్ సవన్ చక్రవర్తి,దిని పై నేడు వాదనలు వినిపించగా.. సింగరేణి యాజమాన్యం,ఓబీ కంపెనీల పై గౌరవ హై కోర్టు,జస్టిస్ పుల కార్తీక్ ఆగ్రహం వ్యక్తం చేసి,8వారల లోపు సింగరేణికి అనుబంధంగా ఉన్న అన్ని ఓబీ కంపెనీలలో 80% స్థానిక,ప్రభావిత ప్రాంతాలలోని నిరుద్యోగులను ఉద్యోగాల్లోకి తీసుకోవాలని సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు జారి చేసిన గౌరవ హై కోర్టు.ఈ విషయం తెలియగానే స్థానిక నిరుద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు.

వరద నష్టంపై అధికారులతో ఎమ్మేల్యే సమీక్ష సమావేశం

బయ్యారం:సెప్టెంబర్. 02.(నిజం చెపుతాం)బయ్యారం మండలంలో గత మూడు రోజులుగా అల్పపీడనం కారణంగా విస్తారంగా బారీ వర్షాలు పడడంతో వాగులు, వంకలు పరివాహక ప్రాంతంలో మండలంలో బారీగా పంట ,రోడ్లు ,విద్యుత్ నష్టంపై సోమవారం సొసైటి కార్యాలయంలో ఆధికారులతో ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండలం వ్యవసాయ, రెవిన్యూ, ఆర్ %డ% బి ,ఇరిగేషన్, విద్యుత్ ,మండల ఎంపిడిఓ, అధికారులతో విడి విడి సమీక్షలు నిర్వహించి ఏమేరకు నష్టం జరింగిందో వెంటనే శాఖ ల వారిగా తగు నివేధికలు తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.విజయ ,ఎంపిడిఓ దైవాధీనం ,ఎంపిఓ చంద్రమోహన్ స్వామి, వ్యవసాయ అధికారి రాంజీ ,మత్స్య శాఖ ఏడిఏ వీరన్న ,పిఆర్ డిఈ వాసు ,ఐబి ఏఇ శ్రీకాంత్, సీఐ రవి కుమార్, ఎస్ఐ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో భారీ వర్షం, వరదల వలన సంభవించిన నష్ట నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలి

- ఏఐకేఎంఎస్ డిమాండ్

బయ్యారం :సెప్టెంబర్. 02.(నిజం చెపుతాం) రాష్ట్రంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన ఊర్లు ఏర్లు అన్ని ఏకమై వేలాది గ్రామాలు జలదిగ్బంధనానికి గురయ్యాయి.24 గంటల్లోనే 9.87 సెంటీమీటర్ల సగటు వర్షపాతం నమోదయింది. ఇప్పటికి వరకు అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం 18 మంది వరదల్లో చిక్కుకొని మృతి చెందారు. అనేకమంది గల్లంతయ్యారు. వారి ఆచూకీ ఇంకా తెలియ రావడం లేదు. రోడ్లు, రైల్వే లైన్లు ధ్వంసమై రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. రైళ్లు బస్సులు ఎక్కడికక్కడ ఆగిపోవడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ వర్ష బీభత్సం వలన వ్యవసాయ రంగం కుదేలైంది. రాష్ట్రంలో 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం సంభవించింది. రాష్ట్రవ్యాప్తంగా 220కి పైగా చెరువులు తెగిపోయాయి.వేలాది ఎకరాల పంటభూములు కోతకు గురవటంతో పాటు పొలాల్లో ఇసుక మేటలు పెట్టి సేద్యానికి పనికి రాకుండా పోయాయి. ప్రధానంగా మహబూబాబాద్, ములుగు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, జనగాం, ఉమ్మడి నల్గొండ, నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్ లాంటి జిల్లాల్లో భారీగా పంట నష్టం సంభవించింది. మరో రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రజానీకం తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని ప్రకృతి విపత్తుగా పరిగణించి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టాలని ఏ. ఐ. కే ఎం యస్ కోరుతున్నదని అధ్యక్షులు మామిడాల భిక్షపతి, కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేశారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు 25 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా అందించాలి.పశువులు, కోళ్లు కోల్పోయిన వారి నష్టానికి తగిన పరిహారం అందించి ఆదుకోవాలి.తెగిపోయిన చెరువులు కుంటలను గండ్లు పడిన కాలువలను వెంటనే మరమ్మతులు చేయించాలి. నష్టపోయిన పంటల వివరాలను రికార్డు చేసి తగిన నష్టపరిహారాన్ని అందించాలి.వరద కోతకుగురైన,ఇసుక మేటలు వేసిన భూములు సాగులోకి తెచ్చుకొనేందుకు ఆర్థిక సహకారం అందించాలి.రాష్ట్రంలో తక్షణమే పంటల బీమా పథకాన్ని అమల్లోకి తీసుకురావాలి.ఇంకా వర్షం, వరద ప్రమాదం పొంచి ఉన్నందున ముందస్తుగానే తగిన సహాయక చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేస్తున్నది.

మాజీ సీఎం వై యస్ రాజశేఖరరెడ్డి కి ఘన నివాళి

చెన్నారావుపేట రిపోర్టర్ సెప్టెంబర్ 2(నిజం న్యూస్)ఈరోజు వైయస్ రాజశేఖర్ రెడ్డి 14 వర్ధంతి సందర్భంగా చెన్నారావుపేట కాంగ్రెస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఘనముగా నివాళులు అర్పించడం జరిగినది ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్యగౌడ్ కుండే కుమారస్వామి అభిమానులు కార్యకర్తలు ప్రజలు పత్రిక విలేకరులు పాల్గొన్నారు

పేద ప్రజల భీద డాక్టర్ గా ప్రజల కు మాట ఇస్తే మాట తప్పని నాయకుడు వైస్సార్

- ఘనంగా వై యస్ ఆర్ 15 వ వర్ధంతి వేడుకలు.

మంగపేట,సెప్టెంబర్,02 (నిజం న్యూస్)మంగపేట మండల కేంద్రంలోని వైస్సార్ సెంటర్ వద్ద ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వై యస్రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా అయన విగ్రహం కు పూల మాల వేసి ఘనంగా నీవాళ్లు అర్పించి, మండల కేంద్రం లోని సర్కార్ ధవాఖాన లో రోగులకు పాలు, పండ్లు, బ్రేడ్ ప్యాకెట్లు పంపిణీ చేసిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మండల పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్రనికి అధికారం లోకి రావడానికి రాష్ట్రము మొత్తం పాదయాత్ర చేసి పార్టీ ని అధికారం లోకి రావడానికి ఎంతో శ్రమించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనికి 16 వ ముఖ్యమంత్రి గా చేశారు 1978 లో పులివెందుల నుండి తొలిసారి శాసన సభ కు ఎన్నిక కాగా మొత్తం 6 సార్లు అదే శాసన సభ కు ఎన్నిక కాగా, కడప లోక్ సభ నియోజకవర్గం నుండి 4 సార్లు పార్లమెంట్ కి అడుగుపెట్టారు ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి సారి ఓటమి ఎరుగని నాయకుడు గా చరిత్ర సృష్టించాడు 1978 లో వచ్చిన ఎన్నికల్లో అధికారం లోకి వచ్చిన ముగ్గురు ముఖ్యమంత్రి లు మారిన మంత్రి వర్గం లోకి వున్నారు అదేవిధంగా 1999 లో ప్రతిపక్ష నేత గా వుంటూ తదుపరి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చేందుకు వ్యూహ రచన చేసి 2003 లో మండు వేసవి లో 1460 కిలోమీటర్లు పాదయాత్ర చేసి అన్నదాత లకు ఉచిత కరెంట్ కు నాంది పలికిన ఘనత వైస్సార్ ది 2004 లో వచ్చిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి ఎంతో శ్రమించి కాంగ్రెస్ పార్టీ సర్కార్ ను ఏర్పాటు చేయడం లో కీలక పాత్ర అయన ది పులివెందుల నియోజకవర్గం నుండి 40 వేల కు పైగా మెజారిటీ తో గెలుపొందగా ముఖ్యమంత్రి గా మొదటి సారి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మొదటి సంతకం రైతన్నలకు ఉచిత విద్యుత్ పైల్ పైన సంతకం పెట్టిన మహానుభావులు వైస్సార్ అని, రాజశేఖర్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు అయన పాలనా లో రాష్ట్ర%శీ% లో సర్వతోముఖభివృద్ధి దిశగా పరుగులు పెట్టించి అన్ని రంగాల్లో విప్లవత్మక మార్పులు చోటు చేసుకున్నాయి తరతమా భేదం లేకుండా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి అందయి అందేటట్టు చూడాలి అని దిశ నిర్దేశం చేశారు,అందులో ఏకకాలం లో లక్ష రూపాయల రుణమాఫీ చేసిన ఘనత వైస్సార్ ది 108 అంబులెన్సు పథకం వైద్యం కోసం అత్యవసర పరిస్థితి లో హాస్పిటల్ కి చేర్చేందుకు సామాన్య ప్రజానీకం కోసం ఏర్పాటు చేసిన ఘనత అయన దే 104 సంచార వైద్య శాలలు రైతన్న కు ప్రోత్సాహకం సంతృప్తి స్థాయి పింఛన్లు 2004 ముందు 70 రూపాయలు మాత్రమే ఉండే పింఛన్ను అర్హులందరికీ 200 రూపాయల పింఛను చేశారు పావలా వడ్డీకే రుణాలు అభయ హస్తం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఏ ముఖ్యమంత్రి చేయనాన్ని విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి ఎనలేని కృషిచేశారు.ఫీజురియంబర్స్మెంట్ ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ఆయన ఆధ్వర్యంలోని చేసిన ఘనత కేవలం వైయస్ రాజశేఖర్ రెడ్డికి మాత్రమే చెందుతుంది రెండవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన తర్వాత రచ్చబండ కార్యక్రమానికి వెళుతున్న క్రమంలో హెలికాప్టర్ ప్రయాణిస్తు పావురాల గుట్ట దగ్గర ప్రమాదంలో స్వర్గస్తులు అవ్వగా ఆ వార్త విని రాష్ట్రమంతా కలిపి 67 మంది స్వర్గస్తులయ్యారు అని కాంగ్రెస్ పార్టీ కోసం నిరంత శ్రామికుడిగా పార్టీ బలోపేతానికి కృషిచేసిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన వివరించారు ఈకార్యక్రమంలో.. మండలంలోని జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, మండల సీనియర్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా జనసేన అధినేత,ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి "పవన్ కళ్యాణ్" జన్మదిన వేడుకలు"

- జనసేన పార్టీ నర్సంపేట మండల ప్రధాన కార్యదర్శి ఓర్సు రాజేందర్

నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 2(నిజం న్యూస్)ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్న పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నిర్వహించడం కార్యకర్తలు నాయకులు గర్వించదగ్గ విషయం అని తెలుగు రాష్ట్రాల్లోనే కాదు,భావితరం దేశం గర్వించదగ్గ నాయకుడు పవన్ కళ్యాణ్ అని నియోజకవర్గ ఇంచార్జ్ మేరుగు శివకోటి యాదవ్ అన్నారు. జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి గౌరవ పవన్ కళ్యాణ్" జన్మదిన వేడుకలను నర్సంపేట పట్టణంలోని ద్వారకపేట్ రోడ్ లో గల జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ "మేరుగు శివకోటి యాదవ్"కార్యకర్తలు,ముఖ్య నేతల సమక్షంలో చిన్నారులతో కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యకర్తలకు విందు భోజనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన ముఖ్య నేతలు ఓర్సు రాజేందర్,గంగుల రంజిత్, బొబ్బ పృథ్వీరాజ్, ఉడుగుల క్రాంతి, షేక్ హుస్సేన్,అరుణ్, కృష్ణ,కార్తీక్,లహరి, మిలాన్,నాగరాజు, రవి,కుమార్,రాజు, ముబీన్, వివిధ గ్రామాల జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ కృష్ణా పరమాత్మ పల్లకి ఊరేగింపు

- జగత్ అంతటికీ గురువు ఒకడే అగురువే శ్రీ కృష్ణా పరమాత్మ
- త్రైత సిద్ధాంత భాగవత్ గీత ప్రతి ఒక్కరు చదవాలి

చెన్నారావుపేట మండల రిపోర్టర్ సెప్టెంబర్ 2(నిజం న్యూస్)ఎల్లయ్యగూడెం గ్రామం చెన్నరావుపేట మండలం లో ఘనంగా శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడకలు జరిపి పల్లకి ఊరేగింపు ట్రస్ట్ సభ్యులు జరిపారు.ప్రపంచములో ఏ మత మూలగ్రంథమైనా మనిషి మోక్షమువైపు పోవు మార్గమును బోధించును. ఆ గ్రంథముల సారమంతయు త్రైత సిద్ధాంతముపైననే ఆధారపడియున్నది.అద్వైత, విశిష్టాద్వైత, ద్వైత సిద్ధాంతములు ఒక మతమునకు పరిమితముకాగా ఆ సిద్ధాంతములను అధిగమించిన త్రైత సిద్ధాంతము మతాతీత జ్ఞానమును, సర్వమానవాళికి అవసరమైన ఆధ్యాత్మిక సంపదను ప్రసాదించుచున్నది.అటువంటి గొప్పదైన మరుగున పడ్డ త్రైత సిద్ధాంతమును గూర్చి తన గ్రంథములలో తెలియచేసారు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులువారు అని ట్రస్ట్ సభ్యులు బోదించారు. మరింత సమాచారం కోసం డబ్ల్యూ డబ్ల్యూ. త్రైతశకం. ఆర్గనైజషన్ వెబ్ పేజీ లో చూడాలి అని తెలిపారు ఈ కార్యక్రమం లో కిరణ్, ఓం ప్రకాష్, హనుమయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మానవతను చాటుకున్న "గుడ్ ఫ్రెండ్స్"

మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 02 (నిజం న్యూస్)మహబూబాబాద్ లోని రైల్వే ట్రాక్ పక్కనగల "లూయి బ్రేయలి " వికలాంగుల కాలనీ లోని కుటుంబాలు గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు తీవ్రమైన ఇబ్బందులు ఎదురుకుంటూ... రోజు కూలి దొరకక అర్ధకాలితో ఉంటున్న 50 కుటుంబాలకు ఈరోజు మధ్యాహ్నం "గుడ్ ఫ్రెండ్స్ " సభ్యుల ఆర్థిక సహకారంతో... ఒక్కొక్క కుటుంబానికి ఐదు కేజీ ల బియ్యం అందించడం జరిగినది..ఈ కాలనీ వాసులు మాట్లాడుతూ...ఈ వర్షాకాలం లో "చావుతో "పోరాడుతూ జీవనం కొనసాగుస్తున్నామని, గత ఐదు సం. రాలుగా కనీస సౌకర్యాలు లేకుండా ఉంటున్నామని తెలిపినారు.ఈరోజు బియ్యం పంపిణి కార్యక్రమంలో గుడ్ ఫ్రెండ్స్ సభ్యులు గాంతి దేవేందర్ రెడ్డి, పెనుక లక్ష్మణ్, మేడ వెంకటేశ్వర్లు, మైస శ్రీనివాసులు, దేవీసింగ్, తోడేటి వెంకన్న, కుంజ రాంబాబు లు పాల్గొని స్వయంగా వికలాంగులు నివసిస్తున్న గుడిసెలను ప్రత్యక్షంగా చూసి చలించిపోయారు..భవిష్యత్ లో కూడా ఇదే విదంగా వివిధ సందర్భాలలో బాధితులకు మానవతా దృక్పతంతో స్పందిస్తామని అన్నారు..ఈ కార్యక్రమం నిర్వహణకు ఎం ఆర్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్య, వికలాంగుల జిల్లా అధ్యక్షులు కాలనీ వాసులు పాల్గొన్నారు..

మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘనంగా నివాళు లర్పించిన కాంగ్రెస్ నాయకులు

రామగుండం సెప్టెంబర్ 2, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో.. రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి,15వ వర్ధంతిని,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలసి ఘనంగా నిర్వహించారు.ఆ తర్వాత వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలతో.. నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..పేదరిక నిర్మూలన కొరకు పాటుపడిన వారిలో మొట్టమొదటి వాడని కొనియాడారు.పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిన మహనీయుడు, వై.యస్.ఆరోగ్యశ్రీ, 108,ఎమర్జెన్సీ సర్వీసెస్,లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహనీయుడని,పలువురు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఏరియా బొంతల రాజేష్, తిప్పారావు,శ్రీనివాస్ పాతిపెల్లి,ఎల్లయ్య మాలెం మధు,బొమ్మక రాజేష్,కళ్యాణి, సింహాచలం,గట్టు రమేష్,యుగేందర్, తదితర నాయకులు, కార్యకర్తలు అనేకమంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భారీ వర్షాల కారణంగా.. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి రామగుండం ఎమ్మెల్యే

రామగుండం సెప్టెంబర్ 2, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం నియోజకవర్గంలో భారీ వర్షాల కారణంగా ఎల్లంపల్లి డ్యామ్ లో వరద ప్రభావం కొనసాగుతున్న.. దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,అదే విదంగా జిల్లా కలెక్టర్ కి ఆర్ డీ ఓ కి , ఎం ఆర్ ఓకి,ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ప్రజలకు ఏ ఇబ్బంది ఉన్న, స్వయంగా ఎమ్మెల్యేకి, ఫోన్ చేయాలనీ ఫోన్ నెంబర్ ఇచ్చి, ప్రజలను కోరడం జరిగింది.పార్టీ నాయకులకు ఆదేశాలు ఇచ్చి,ఎ ఇబ్బంది ఉన్న సహాయక చర్యలలో పాల్గొనాలని ఫోన్ ద్వారా..విన్నపించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,ప్రస్తుత పరిస్థిని పర్యవేక్షించిన రామగుండము మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి. ప్రజలకు ఏ ఇబ్బంది ఉన్నా మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని వారు అన్నారు.ఎల్లప్పుడూ.. మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని వారు తెలిపారు.

నిర్విరామంగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మున్సిపల్ కమిషనర్

రామగుండం సెప్టెంబర్ 2,నిజం న్యూస్.పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలో నిర్విరామంగా కురుస్తున్న వర్షాలతో పాటు,ఎల్లంపల్లి ప్రాజెక్ట్ గేట్లు ఎత్తివేయడంతో గోదావరి నది లో వస్తున్న వరద నీటితో తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా.. రామగుండం నగర పాలక సంస్థ అన్ని చర్యలు తీసుకుంటున్నది. రామగు%శీ%డం నగర పాలక సంస్థ కార్యాలయంలో 24 గంటలు పని చేసే కంట్రోల్ రూమ్/హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది. వాహనాలు, పనిముట్లతో సహా సిబ్బంది అందుబాటులో ఉండి సమాచారం అందిన వెంటనే సహాయక చర్యలు చేపట్టడానికి డిజాస్టర్ రెస్పాన్స్ బృందాలు 24 గంటలు అందుబాటులో ఉంచడం జరుగుతున్నది.అన్ని విభాగాల సిబ్బందికి సెలవులు రద్దు చేయడం జరిగింది. తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండి వీలయినంత త్వరగా సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని కోరుతున్నాము.ఈ మేరకు ఆయా ప్రాంతాల్లో మైకుల ద్వారా అనౌన్సమెంట్ చేయడం జరుగుతున్నది.ప్రజలు సహకరించాలని కోరుతున్నాము. సహాయం కావాల్సిన వారు నగర పాలక సంస్థ హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్: 9603666444 లేదా టోల్ ఫ్రీ నెం.1800 425 7062 కు సంప్రదించవచ్చు.

అత్యవసర పరిస్థితుల్లో ఉచిత సేవలకు సంప్రదించండి

జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 2: ప్రాణాపాయ స్థితిలో కానీ, గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షల కొరకు గానీ ఎక్కడి నుండి అయినా ఆసుపత్రికి తీసుకెళ్లడంలో 108 మరియు 102 సేవలదే ముఖ్య పాత్ర అని అందరికీ తెలియాల్సిన అవసరం ఉంది అని భూపాలపల్లి జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్ తెలిపారు. ఏ సర్వీస్ ఎందుకొరకు అనే అవగాహన ఇంకా పూర్తిగా ప్రజల్లోకి రాలేదు అన్నారు. కొన్ని సమయాల్లో సాంకేతిక లోపల వలన ఫోన్లు కలవనప్పుడు మరియు టోల్ ఫ్రీ నెంబర్లు లిఫ్ట్ చేయనప్పుడు ఎవ్వరినీ సంప్రదించాలి అనే అవగాహన కొరకు పూర్తిగా వివరించారు భూపాలపల్లి జిల్లా మేనేజర్ మెరుగు నరేష్. రోడ్డు ప్రమాదంలో కానీ, ఆరోగ్యసమస్యలు తలెత్తడంలో కానీ, విషపూరిత మందులు సేవించినప్పుడు కానీ, పాము తేలు కాటు గురైనప్పుడు కానీ మరే ఇతర కారణాల వల్ల ప్రమాదానికి గురైనప్పుడు ఎటువంటి అత్యవసర సేవల కొరకైన 108 కాల్ చేసి సేవలను పొందవచ్చు. అలాగే 102 కాల్ చేయడం వల్ల ఉపయోగ ఏమిటి అంటే.. గర్భం దాల్చిన ప్రతి స్త్రీ ఆరోగ్యం మరియు అన్ని రకాల పరీక్షల కొరకు నేరుగా ఇంటి నుండి ఆసుపత్రికి తీసుకెళ్ళి మళ్ళీ వారిని ఆసుపత్రి నుండి ఇంటి వద్ద క్షేమంగా దింపుతారు. అలాగే ప్రసూతి అనంతరం తల్లి బిడ్డలను క్షేమంగా ఇంటివద్ద దింపడం మరియు పిల్లల నెలల టీకాల కొరకు కూడా 102 సంప్రదించవచ్చును. 0 నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలకు ఏమైనా అత్యవారమైతే నియోనేటల్ (నవజాతశిశువులకు) అంబులెన్స్ సర్వీస్ కొరకు కూడా 108 కి లేదా 8341800503 కి సంప్రదించవచ్చును. అలాగే అనివార్య కారణాల వల్ల ప్రమాదానికి గురైనప్పుడు ఆసుపత్రి కి తీసుకువచ్చినప్పుడు కానీ మార్గమధ్యలో మరణం సంభవించినప్పుడు ఆసుపత్రికి చేరుకున్న సమయంలో తిరిగి మృతదేహాన్ని ఇంటికి తీసుకుపోలేని స్తోమతలేని నిరుపేద, మధ్యతరగతి ప్రజల కొరకు ఈ ఎఫ్ హెచ్ఎస్ పార్థివ వాహనం ఎంతగానో ఉపయోగపడుతుంది.దీనికి గాను ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 8712632516 కి కాల్ చేయండి. పై సేవలన్నీ పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. ఏమైనా ఫిర్యాదులు ఉన్నచో 9154269788 కి కాల్ చేయండి వెంటనే స్పందించి సత్వరమే ప్రతిచర్య తీసుకుంటామని భూపాలపల్లి జిల్లా 108 మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్ తెలిపారు.

రామగుండం పారిశ్రామిక కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు

- ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ కి పాలాభిషేకం

రామగుండం సెప్టెంబర్ 2, నిజం న్యూస్.తేదీ:-02/09/2024 సోమవారం రోజున రామగుండం లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,పుర ప్రముఖుల మధ్య ఫిషరీష్ చైర్మన్,పల్లికొండ రాజేష్ ఆధ్వర్యంలో.. రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ సాధన గావించిన, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ కి ఘనంగా పాలాభిషేకం నిర్వహించడం జరిగినది. ఫిషరీష్ చైర్మన్,పల్లికొండ రాజేష్ మాట్లాడుతూ.... గత ప్రభుత్వ పాలనలో వారి హయాంలో రామగుండం నియోజకవర్గ పారిశ్రామిక ప్రాంతం పూర్తిగా మసక వారి పోయిందని ఎక్కడ కూడా ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోలేదని ప్రజా సంక్షేమాన్ని ఏనాడు పట్టించుకోలేదని, పారిశ్రామిక ప్రాంతాన్ని బొత్తిగా బొందల గడ్డగా మార్చారని,గత పది సంవత్సరాల పాలనలో పూర్తిగా విసిగిపోయిన తెలంగాణ ప్రజానీకం మార్పు కోరుకొని పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వం పటం కట్టారని ఇది ప్రజల ప్రభుత్వం అని ప్రజా సంక్షేమం కోసమే పని చేస్తుందని,ప్రజల కోరికలు నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని,ఎన్నికలలో ఇచ్చిన మాటను 800 మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ స్థాపనే లక్ష్యంగా..విద్యుత్ శాఖ మాత్యులు బట్టి విక్రమార్క ప్రకటనతో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని ఆయన ఎన్నికలలో గెలిచింది మొదలు, మంత్రివర్యులు శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డిని,విద్యుత్ మినిస్టర్ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ని,అలాగే పలువురు మంత్రుల సహాయ సహకారాలతో.. రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని అభివృద్ధి పదంలో అగ్రభాగాన నిలిపేందుకు 800 మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ స్థాపనతో పాటు,కమ్యూనికేషన్ స్కిల్స్ డెవలప్మెంట్ సెంటర్ తో పాటు అదేవిధంగా సంవత్సరానికి 1000 మందికి,ఉపాధి కల్పనే లక్ష్యంగా సింగరేణి పరిధిలో..500 మెగావాట్ల వాటర్ ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుతో పాటు,రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాసింగ్ రాజ్ ఠాకూర్ చేస్తున్న కృషిని దృష్టిలో ఉంచుకొని,వారికి పాలాభిషేకం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రేమ్ కుమార్,ప్రణయ్,సాయి మేడి రాజయ్య,పల్లికొండ సంతోష్, బింగి నరేందర్,బింగి రవి,సాదు నరసయ్య,కుందారపు రామయ్య,మచ్చ ఓదెలు,హైమద్ భాయ్, గోరే మియా,సాబీర్ హైమద్ భాషా,అహ్మద్ పాషా గోవర్ధన్,అనిల్,రాజు తో పాటు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తుఫాన్ తో ఏజెన్సీ రైతన్నల గోస

- అకాల వర్షంతో రైతన్నల కంట కన్నీరు
- నీట మునిగిన వరి,పత్తి, మిరప,పంట పొలాలు

బయ్యారం :సెప్టెంబర్. 02.(నిజం చెపుతాం)రాష్ట్రంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన ఊర్లు ఏర్లు అన్ని ఏకమై వేలాది గ్రామాలు జలదిగ్బంధనానికి గురయ్యాయి.24 గంటల్లోనే 9.87 సెంటీమీటర్ల సగటు వర్షపాతం నమోదయింది. ఇప్పటికి వరకు అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం 18 మంది వరదల్లో చిక్కుకొని మృతి చెందారు. అనేకమంది గల్లంతయ్యారు. వారి ఆచూకీ ఇంకా తెలియ రావడం లేదు. రోడ్లు, రైల్వే లైన్లు ధ్వంసమై రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. రైళ్లు బస్సులు ఎక్కడికక్కడ ఆగిపోవడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ వర్ష బీభత్సం వలన వ్యవసాయ రంగం కుదేలైంది. రాష్ట్రంలో 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం సంభవించింది. రాష్ట్రవ్యాప్తంగా 220కి పైగా చెరువులు తెగిపోయాయి.వేలాది ఎకరాల పంటభూములు కోతకు గురవటంతో పాటు పొలాల్లో ఇసుక మేటలు పెట్టి సేద్యానికి పనికి రాకుండా పోయాయి. ప్రధానంగా మహబూబాబాద్, ములుగు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, జనగాం, ఉమ్మడి నల్గొండ, నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్ లాంటి జిల్లాల్లో భారీగా పంట నష్టం సంభవించింది. మరో రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రజానీకం తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని ప్రకృతి విపత్తుగా పరిగణించి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు . ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు 25 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా అందించాలి.పశువులు, కోళ్లు కోల్పోయిన వారి నష్టానికి తగిన పరిహారం అందించి ఆదుకోవాలి.తెగిపోయిన చెరువులు కుంటలను గండ్లు పడిన కాలువలను వెంటనే మరమ్మతులు చేయించాలి. నష్టపోయిన పంటల వివరాలను రికార్డు చేసి తగిన నష్టపరిహారాన్ని అందించాలి.వరద కోతకుగురైన,ఇసుక మేటలు వేసిన భూములు సాగులోకి తెచ్చుకొనేందుకు ఆర్థిక సహకారం అందించాలి.రాష్ట్రంలో తక్షణమే పంటల బీమా పథకాన్ని అమల్లోకి తీసుకురావాలి.ఇంకా వర్షం, వరద ప్రమాదం పొంచి ఉన్నందున ముందస్తుగానే తగిన సహాయక చర్యలు చేపట్టాలని రైతు లు డిమాండ్ చేస్తున్నారు.

నూతన డీఈవో కు శుభాకాంక్షలు తెలిపిన టీచర్ వాంకుడోత్ గోపీనాథ్

మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 02 (నిజం న్యూస్) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత ఒక్కరు మారిన చాలు ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎస్ జి టి టీచర్ వాంకుడోత్ గోపీనాథ్ మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన రాజేశ్వర్ సార్ ను కలిసి పూల బొకే తో స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. మహబూబాబాద్ జిల్లా విద్య వ్యవస్థ పై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తికి జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నునావత్ వీరన్న సార్ జాటోత్ వివేకానంద కుమార్ ఇస్లావత్ కోటి పాల్గొన్నారు.

రాజస్థాన్ భవన్,బిజెపి పార్టీ ఆధ్వర్యంలో..నగర సభ్యత్వ నమోదు

రామగుండం సెప్టెంబర్ 2, నిజం న్యూస్. సోమవారం రోజున గోదావరిఖని రాజస్థాన్ భవన్ లో నగర సభ్యత్వ నమోదు,కార్యశాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.జ్యోతి ప్రజ్వలన, వందేమాతరంతో కార్యక్రమం ప్రారంభం కాగా..బిజెపి రామగుండం కాంటెస్టెడ్ అభ్యర్థి శ్రీమతి కందుల సంధ్యారాణి,అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్ మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ రెండు పార్లమెంటు సీట్ల నుండి మొదలుకొని అత్యంత ఆత్మవిశ్వాసంతో పనిచేసి,ఈరోజు వరసగా మూడు పర్యాయాలు దేశంలో అధికారం చేపట్టిందని,కార్యకర్తలు కూడా..లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేసినట్లయితే తప్పకుండా విజయం సాధిస్తారని అన్నారు. కాంగ్రెస్ కల్లబొల్లి మాటలను ప్రజలు విశ్వసించే కాలం పోయిందని,దేశ అభ్యున్నతి కోసం పాటుపడే పార్టీ భారతీయ జనతా పార్టీ అని మొన్నటి పార్లమెంట్ ఎన్నికలలో ప్రజా తీర్పు స్పష్టంగా గోచరిస్తుందని అన్నారు.14 రాష్ట్రలలో ఒక్క సీటు కూడా గెలవని కాంగ్రెస్ పార్టీ కి బిజెపిని విమర్శించే నైతిక హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు.సంధ్యరాణి మాట్లాడుతూ..ప్రజా సమస్యల మీద కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసినట్లయితే రాబోయే రోజులలో తెలంగాణలో పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.జిల్లా సభ్యత్వ,క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ..సభ్యత్వ నమోదులో రాష్ట్ర పార్టీ రామగుండం అసెంబ్లీకి 35 వేల సభ్యత్వాన్ని లక్ష్యంగా నిర్దేశించిందని ప్రతి పోలింగ్ బూత్ కు 200 మంది సభ్యులను చేర్చుకోవాలని,ఆన్లైన్ సభ్యత్వ నమోదు ప్రక్రియను వివరించారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమంత గౌడ్ మాట్లాడుతూ.. మాననీయత మంటగలుస్తుందని కుటుంబ విలువలు గౌరవ మర్యాదలు నశించిపోతున్నాయని వీటిని కాపాడవలసిన బాధ్యత బిజెపి కార్యకర్తలపై ఉందని అన్నారు.లేనిచో అశాంతికి అసహనానికి గురైన ప్రజలు అఘాయిత్యాలకు తెగ బడతారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడూరి రమేష్, గుండబోయిన భూమయ్య,గోపగాని నవీన్ గౌడ్,శివరాం,పిడుగు కృష్ణ,రాజ్ కుమార్,బూడిద రమేష్,దాసరి ఉషాలు, పతంజలి పవన్,బుంగ మహేష్,పద్మ,అపర్ణ, తదితర 100 మంది పైగా కార్యకర్తలు పాల్గొన్నారు.

నిజమైన హీరో లు అనిపించుకున్న కురవి పోలీసులు

- మతి స్థిమితం లేని యువకుడి ని కాపాడిన కురవి పోలీస్ లు.
- యువకుడిని తండ్రి కీ అప్పజెప్పిన పోలీసులు...
- కురవి పోలీస్ లును అభినందించిన కుటుంబ సభ్యులు.

కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్,2:గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు నేరడ గ్రామం వద్ద వరద నీటి లోకి ఒక వ్యక్తి వెళ్తున్నాడు అని 100 కి డయల్ చేసి సమాచారం రాగ వెంటనే కురవి ఎస్సై సతీష్ స్పందించి,ఏఎస్ఐ సదయ్య,హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య,కానిస్టేబుల్ కాశీరాం లు ద్వారా ఆ వ్యక్తి ని వరద నీటి నుండి బయటకు తీసుకొని తీసుకొని వచ్చి కాపాడినారు.ఆపదలో ఉన్న వ్యక్తిని కాపాడాలంటే హీరో అక్కర్లేదు,నిజాయితీ ముఖ్యం దానికి నిదర్శనమే కురవి పోలీస్ స్టేషన్ నిజమైన హీరోలు అనిపించుకున్నారు.కురవి పోలీసులు మతిస్థిమితం లేని ఒక అబ్బాయిని కాపాడానిలో ముఖ్యపాత్రను పోషించి కాపాడడం జరిగింది.తనని పోలీస్ స్టేషన్ కి తీసుకొచ్చి సముదాయించి వివరాలు అడగగా అతను ముళ్ళపూడి హర్షవర్ధన్ 19 సం"తండ్రి శ్రీకాంత్,గుంటూరు జిల్లా,పచ్చలపాడిపారు గ్రామం,అని తెలుపగా ఇతని విషయం గుంటూరు పోలీస్ లకు తెలియచేసి వారి ద్వారా ఇతని తల్లి తండ్రులకు విషయం తెలుపగ వారు వచ్చి కుటుంబ సభ్యులు యువకుడిని చూసుకొని బాగోద్వేగానికి గురై,వాళ్ళ అబ్బాయి రెండు రోజుల క్రితం విజయవాడ లో తప్పిపోయాడని విజయవాడ లో వరదల వచ్చిన వరదల వల్ల మేము ఆశలు వదులుకున్నాం అని కన్నీటి పర్యంతంమైనారు.తర్వాత అబ్బాయిని కాపాడి వాళ్ళ బంధువులు వచ్చేవరకు రక్షణ గా చూసుకొని వారికి అప్పగించిన కురవి పోలీస్ లకు కృతజ్ఞతలు తెలిపి ఆ అబ్బాయిని తీసుకొని వెళ్లడం జరిగింది.గ్రామ ప్రజలు అబ్బాయి కుటుంబ సభ్యులు కురవి ఎస్సై,కానిస్టేబుళ్ల ను అభినందన లతో ముంచెత్తి హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా పొలాల అమావాస్య పండగ

-బసవన్నలను అలంకరించిన రైతన్నలు

లోకేశ్వరం, సెప్టెంబర్ 2 (నిజం చెపుతాం) లోకేశ్వరం మండలంలోని ఆయా గ్రామాలలో పొలాల అమావాస్య పండగను రైతులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండి రైతన్నలు బసవన్నలకు స్నానాలు చేయించి, వాటిని రంగులతో మరియు పూలతో అలంకరిచారు. అమావాస్య పర్వదినాన రైతన్నలు ఉపవాసాలు చేస్తూ, మట్టితో బసవన్నల విగ్రహాలు చేసి, బసవాన్నలకు ప్రత్యేక అలంకరించి , బసవన్నలను హనుమాన్ మందిరాల వద్ద ప్రదక్షిణలు చేసి పూజలు చేస్తారు. ఇలా చేయడం ద్వారా తమకు ఎటువంటి కష్టాలు రాకుండా నిండు నూరేళ్లు బ్రతకాలని శివుని ప్రార్థించుకుంటామని రైతన్నలు తెలిపారు.అలాగే పిండి వంటలతో బసవన్నలకు, గోమాతలకు నైవేద్యం చూపిస్తారు. అయితే ఆధునిక పద్ధతి ద్వారా వ్యవసాయం చేస్తున్న రైతన్నలు తమ టాక్టర్లను సైతం అలంకరించి పూజలు నిర్వహించారు.

సిరిసిల్లలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

- ఖాళీ స్థలాలు,ప్లాట్లను శుభ్రం చేయించాలి
- సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్

సిరిసిల్ల, సెప్టెంబర్ 2(నిజం చెపుతాం)సిరిసిల్ల పట్టణంలో మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా , నిబంధనలను పాటించకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతూ మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సిరిసిల్ల పట్టణంలో గత ఐదు సంవత్సరాల కాలంలో నిర్మించిన వాటిపై వార్డుల వారీగా స్పెషల్ డ్రైవ్ చేపట్టి చట్ట వ్యతిరేకంగా నిర్మాణాలు చేపట్టిన నిర్మాణాలను కూల్చివేయాలని ఇకముందు ఏలాంటి అక్రమ నిర్మాణాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రతి నిర్మాణ పర్మిషన్ కు సంబంధించి రోజువారీగా మున్సిపల్ ద్వారా ప్రకటించాలని అదేవిధంగా సిరిసిల్ల పట్టణంలోని పలు వార్డులలో ఖాళీ స్థలాలలో ప్లాట్లు కొట్టి ఏళ్లు గడుస్తున్నా కూడా అట్టి స్థలాల యజమానులు శుభ్రం చేయకుండా అలాగే వదిలేయడంతో అట్టి స్థలాలలో పిచ్చి మొక్కలు , చెట్లు పెరిగి వర్షపు నీరు నిలిచి ఈగలు , దోమలు , విష పురుగులకు ఆవాసాలుగా మారి ఆ ప్రాంతంలో నివాసం ఉండే ప్రజలకు అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని పట్టి స్థలాల యజమానులపై చర్యలు తీసుకుని వెంటనే శుభ్రం చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం రోజున మున్సిపల్ చైర్పర్సన్ , కమిషనర్ , టౌన్ ప్లానింగ్ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి , ఉపాధ్యక్షులు అన్నలాన్ గణేష్ , సహాయ కార్యదర్శి ఎలిగేటి రాజశేఖర్ నాయకులు సిరిమల్ల సత్యం తదితరులు పాల్గొన్నారు

తెలుగు ప్రజల గుండెల్లో తిరుగులేని నేత వైఎస్ఆర్

– మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ:

తంగళ్లపల్లి, సెప్టెంబర్ 2, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్లపల్లి మండల కేంద్రంలో దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు, ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ మాట్లాడుతూ, సబ్బండ వర్గాల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశ పెట్టి నిరుపేదల గుండెల్లో సుస్థిర స్థానాన్ని ఆక్రమించుకున్న నేత డాక్టర్ వైయస్ ఆర్ అంటూ పేర్కొన్నారు, అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, భౌతికంగా దూరమైనా జన హృదయాల్లో కొలువై ఉన్న మహా నేత దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా, మండల, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

కురవి లో ఘనంగా బోనాల పండగ..

- నియమ నిష్టల తో ఆడపడుచులు బోనాలు.
- గ్రామ దేవత ఇంద్రవెల్లి ముత్యాలమ్మ కు బోనాలు సమర్పణ.

కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్,2:కురవి మండల కేంద్రంలోని నియమనిష్టలతో ప్రతి ఆడపడుచులు శ్రావణమాసం చివరి రోజైన సోమవారం రోజున గ్రామ దేవత ఇంద్రవెల్లి ముత్యాలమ్మ కు ఘనంగా భక్తులు బోనాలు సమర్పించడం జరిగింది.కుటుంబ సభ్యులతో సహా అందరూ కలిసికట్టుగా బోనాలు చేసి భక్తులు యాట పోతులను, కోళ్ళను గ్రామ దేవత ఇంద్రవెల్లి ముత్యాలమ్మ కు ముందు ఎగరేసి బలిచ్చిన తమ ఇష్ట దైవం గ్రామ దేవత కొలుచుకొని మొక్కులను చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు గంగరబొయిన కృష్ణ -భార్గవి,కన్నెం వెంకన్న-సుజాత,కన్నెం వీరన్న-స్వరూప,సముద్రాల సంపత్,మామిడాల యాకన్న,చినముల సంతోష్,గండమళ్ళ రాము,చిన్నబోయిన రవీందర్,వారి కుటుంబ సభ్యులు,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామ దేవత ఇంద్రవెల్లి ముత్యాలమ్మ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

వంట నష్టపోయిన రైతులను మత్స్యకారులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

- తెలంగాణ విద్యార్థి పరిషత్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్ దేశ్ ముఖ్.

కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్,02:ఎడతెరపి లేని వర్షాల వల్లన వరి వంట నష్టపోయిన రైతులను మత్స్యకారులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి,అన్ని తెలంగాణ విద్యార్థి పరిషత్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్ దేశ్ ముఖ్ అన్నారు.కురవి మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో కురిసిన భారీ వర్షాల కారణంగా మా గ్రామ పెద్ద చెరువు కట్ట తెగడం వల్ల రైతులకు 100 ల ఎకరాల్లో వారి పంట పొలాలకు మరియు గ్రామంలోని మత్స్యకారులకు కట్ట తెగడం ద్వారా లక్షల్లో చేపల నష్టం జరిగిందని అలానే గ్రామంలోని ఎర్రగుంట పొంగటం,సీతమ్మ కుంట పొర్లడం రైతులకి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని డోర్నకల్ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర విప్ రామచంద్రనాయక్ కి తెలంగాణ విద్యార్థి పరిషత్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్ దేశ్ ముఖ్ విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ అకాల వర్షాలు రైతులకు చేసిన నష్టానికి చింతిస్తూ,అలాగే గ్రామంలో మత్స్యకారులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి త్వరలోనే రైతులకి మరియు మత్స్యకారులకు పరిహారం అందించి ఆదుకుంటామని అయ్యగారిపల్లిలో తెగిన పెద్ద చెరువుకి త్వరలోనే మరమ్మతులు చేసి భవిష్యత్తులో రైతులకి నష్టం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి నిర్ణయించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసమే ఉందని ఈ సమయంలో రైతులు దిగులు పడకండి అంటూ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ చెప్పడం జరిగింది.

కురవిలో ఐమస్ సెంట్రల్ లైటింగ్ ప్రారంభోత్సవం

కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్, 02: డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయకు ఆదేశానుసారం కురవి మండల కేంద్రంలోని పాత ఎస్సీ కాలనీలో ఐమాసు సెంట్రల్ లైటింగ్ ను కురవి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణ రాజేందర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కురవి పట్టణ ఉపాధ్యక్షులు కామిండ్ల ఆనందం,దంత వైద్యులు డాక్టర్ దడిగల శరత్,తెలుగు రాష్ట్రాల బీసీ కులాల సమన్వయ కమిటీ సభ్యులు కానుగంటి వీరన్న,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరాల వీరన్న,ఎస్సీ నాయకులు దైద వీరయ్య,గండమల వీరన్న,ముదిరాజ్ మండల నాయకులు కోణతం వీరన్న,గడిల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

హవర్గలో కూలిపోయిన ఇల్లును పరిశీలించిన ఎమ్మార్వో

లోకేశ్వరం, సెప్టెంబర్ 2 (నిజం చెపుతాం) లోకేశ్వరం మండలంలోని హవర్గ గ్రామనికి భూమేష్ ఇల్లు భారీ వర్షానికి కూలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న లోకేశ్వరం మండల ఎమ్మార్వో మోతీరాం వారి ఇంటిని సోమవారం సందర్శించారు. ఈ సంఘటనపై కుటుంబ సభ్యులకు ఎవరైనా గాయపడ్డారా అని అడిగి తెలుసుకున్నారు. బాధితులు అధైర్యపడవద్దని ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందెల చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, తాజా మాజీ సర్పంచ్ భుజంగరావు, మండల నాయకులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు సంక్షేమ పథకాలలో పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన అపర భగీరథుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన లీడర్ 1460 కిలోమీటర్ల పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీ నీ ఎక్కువ స్థానాల్లో గెలిపించుకోవడం జరిగింది ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత రైతులకు ఉచిత విద్యుత్ పైన సంతకం చేయడం జరిగింది రైతు రుణమాఫీ ఇందిరమ్మ ఇండ్లు జలయజ్ఞం ఆరోగ్యశ్రీ 108 రెండు రూపాయలకే కిలో బియ్యం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి ప్రజల గుండెల్లో దేవుడయ్యాడుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ గారు వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య గారు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ గారు వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ గారు వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్స్ సత్యం సాగర్ విభూతి నారాయణ నక్క రాములు సుమిత్ర యాదగిరి జయసుధ మధు గౌడ్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ మాజీ ఎంపిటిసి దామోదర్ మాజీ ఎస్సీ సెల్ జిల్లా ప్రెసిడెంట్ గంధం రాజశేఖర్ వనపర్తి మండల అధ్యక్షులు రవి కిరణ్ తిరుపతయ్య మహేష్ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ప్రకాష్ శివ శ్రీధర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాడు శిథిలం అన్యాక్రాంతం...

- నేడు గంగమ్మ పరవళ్ళతో కళ కళ.
- మర్రికుంట చెరువులోని గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి బ్యూరో 03 సెప్టెంబర్ (నిజం న్యూస్) : వరుణ దేవుడు కరుణించి విస్తారంగా వర్షాలు కురిపించడంతో నియోజకవర్గంలోని చెరువులు, కుంటలు,వాగులు జలకళతో నిండుకున్నాయి.మర్రికుంట చెరువును సందర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అలుగు దగ్గర గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు.ఆప్రాంత ప్రజలు నిరంజన్ రెడ్డి తో మాట్లాడుతూ ఒకనాడు ఈ చెరువు శిథిలమై అన్యాక్రాంతమై కంపచెట్లతో నిండుకోనీ ఉండేది అని మీ కృషివల్ల చెరువు చుట్టూ కరకట్ట నిర్మితమై సుందరమైన కట్టనిర్మాణంతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి కట్టమీదుగా పట్టణానికి రహదారి ఏర్పాటు చేశారు అని అన్నారు. చెరువు పునరుద్ధరణతో దిగువ ప్రాంతాలు ముంపుకు గురికాకుండా ఉంది అని చెబుతూ నిరంజన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం,సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,సంపత్ కుమార్ రెడ్డి,ఎర్పుల.తిరుపతయ్య,చిట్యాల.రాము, దేవర్ల.నరసింహ, మర్రికుట.శ్రీను, నాగేంద్రము,బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారమే నడుచుకుందాం. నియంత పాలన మనకు వద్దు

వనపర్తి బ్యూరో 03 సెప్టెంబర్ (నిజం న్యూస్) : సోమవారం వనపర్తి పట్టణంలోని మర్రికుంట చెరువును ఆయన వరిశీలించారు.ఎలాంటి అవగాహన, ఆలోచన లేకుండా అభివృద్ధి పేరుతో మర్రికుంట చెరువు అభివృద్ధి పేరుతో గత పాలకులు అందిన కాడికి దోచుకొని వదిలేసారని నేడు చెరువు నిండిన వరద నీరు పట్టణంలోని పలు కాలనీలలోకి వచ్చి చేరుతోందని వరద నీరు ఇళ్లల్లోకి, ఇళ్ల మధ్యన నిలవకుండా ఉండేందుకు సత్వర చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ మేఘారెడ్డి అధికారులకు సూచించారు.కట్ట పూర్తిగా పెంచేసి అలుగును మాత్రం తవేశారని, ప్రస్తుతం కురిసే ఎడతెరిపిలేని వర్షాలకు వచ్చిన వరద నీళ్లకు చెరువు అలుగుపారి ఇళ్లలోకి చేరడం ప్రజలకు ఇబ్బందిగా ఉందని ఆయన అన్నారు.వనపర్తి నియోజకవర్గ పరిధిలోని మొత్తం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వచ్చే వరద నీటికి సహాక చర్యలల్లో పాల్గొంటే కొంతమంది మాత్రం ఇళ్లల్లోకి చేరే నీళ్లకు పూజలు చేసి పూలు చల్లి సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు.ఎవరు ఎన్ని సంబరాలు చేసుకున్న మనం ప్రజాసేవలోనే ఉండాలని ప్రతి ఒక్కరూ ప్రజలకు ఇబ్బంది రాకుండా సహాయక చర్యలు చేపట్టాలని ఎంఎల్ఏ సూచించారు.

అంటూ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- జెడ్పి సీఈఓ కృష్ణారెడ్డి.

మహేశ్వరం, సెప్టెంబర్ 2 నిజం, న్యూస్ ప్రతినిధి:అంటూ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జెడ్పిసిఈఓ కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మహేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో అంటువ్యాధులపై మండల ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి, ఎంపీడీవో శైలజా రెడ్డితో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో డెంగ్యూ అంటు వ్యాధులు విజృంభిస్తుండడంతో ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్ల వద్ద కుటుంబాలు ఉండకుండా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆయన అధికారులను ఆదేశించారు. రోడ్లపై నీటి నిల్వలు ఉండకుండా చూడాలని అన్నారు. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, మండల ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి, ఎంపీడీవో శైలజ రెడ్డి, ఎంపీ వో రవీందర్ రెడ్డి, వైద్యాధికారులు స్వరూప, మల్లికార్జున్, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

మరో రెండు మూడు రోజులు అప్రమత్తంగా ఉండండి

- వర్షాల వల్ల ప్రభావితం అయిన రోడ్లు, కాలువలు మరమ్మతులకు చర్యలు తీసుకోండి
- పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టండి అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి బ్యూరో 03 సెప్టెంబర్ (నిజం న్యూస్) బీ జిల్లాలో భారీ వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరుగకుండా మరో రెండు మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి అందరూ మండల, ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వర్షాల వల్ల జరిగిన నష్టాలు, ప్రస్తుతం అత్యవసరంగా చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.జిల్లాలో భారీ వర్షాలు నమోదు అయిందప్పటికిని ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నందుకు అధికారులు, సిబ్బందిని అభినందించారు. మరో రెండుమూడు రోజులు అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా ఇప్పటి వరకు జరిగిన నష్టాలపై ప్రతిపాదనలు సిద్ధం చేసి రేపు సాయంత్రంలోగా సమర్పించాలని సూచించారు. రోడ్ల పునరుద్ధరణ, కాలువల మరమ్మతులు వేగంగా జరగాలని ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి అందులో నివసిస్తున్న కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అవసరం అయిన వాటికి నోటీసులు ఇచ్చి కులగొట్టాలని చెప్పారు. ఇప్పటికే వర్షాల వల్ల కూలిపోయిన ఇళ్ల యజమానులు నుండి పరిహారం కొరకు దరఖాస్తులు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పంచనామా, జి.పి.ఎస్ ఫోటోలు తీసుకొని ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాల్సినదిగా సూచించారు. రిలీఫ్ క్యాంప్ కు తరలించిన వారికి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇకనుండి మంగళవారం, శుక్రవారం వారానికి రెండు రోజులు డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. ప్రజలకు సైతం పారిశుధ్యం, నీరు వేడి చేసి చల్లార్చి తాగడం వంటి విషయాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

సెప్టెంబర్ 6వ తేదీన గ్రామపంచాయతీల్లో డ్రాఫ్ట్ ఎలక్టరల్ రోల్ పెట్టాలి...

స్థానిక ఎన్నికల సన్నద్ధత లో భాగంగా వార్డుల వారీగా ఎలక్టరల్ రోల్ సిద్ధం చేసి ముసాయిదా ఎలక్టరల్ రోల్ సెప్టెంబర్ 6వ తేదీన అన్ని గ్రామపంచాయతీ భవనాల్లో, ఎంపీఒ, ఎంపీడీఓ, డి.పి. ఒ కార్యాలయాల్లో పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 10వ తేదీన పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో మండల స్థాయిలో సమావేశం నిర్వహించి ఎలక్టరల్ రోల్ పై వివరించాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీఓ పద్మావతి, ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎంపిఒ లు తదితరులు పాల్గొన్నారు.

వీరభద్ర స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు

- కాట శ్రీనివాస్ గౌడ్ దంపతులు

గుమ్మడిదల సెప్టెంబర్ 2 (నిజం చెపుతాం)సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకున్న పటాన్ చెరు నియోజకవర్గ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ వారి సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు కాట సుధాశ్రీనివాస్ గౌడ్. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేసి వారిని ఘనంగా సన్మానించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

మహేశ్వరం, సెప్టెంబర్ 2 నిజం, న్యూస్ ప్రతినిధి: 2003 వ సంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులు 22 ఏళ్ల క్రితం వాళ్లంతా ఒకే స్కూల్లో చదువుకున్నారు. ఆ తర్వాత వారు కొందరు ప్రైవేటు ఉద్యోగాలు, కొందరు ప్రభుత్వ ఉద్యోగాలలో కొనసాగుతున్నారు. ఆ తర్వాత వారు ఎక్కడెక్కడో స్థిరపడ్డారు. ఇంకొందరు వ్యాపారాలు చేసుకుంటూ ఉన్నారు. వీళ్లంతా 22 ఏళ్ల క్రితం చదువుకున్న విద్యార్థులు. మహేశ్వరంలోని కాకి సత్యనారాయణ ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు ఏర్పాటు చేసుకొని అలనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆత్మీయంగా సన్మానించుకున్నారు. 22 ఏళ్ల తర్వాత ఒకరికొకరు కలుసుకోవడంతో వారంతా ఆటపాటలతో సరదాగా గడిపారు. వీరు 2003లో 10వ తరగతి పూర్తి చేసుకున్నారు. ఈ సమ్మేళన కార్యక్రమంలో 140 మంది యువకులు, 20 మంది మహిళలు పాల్గొన్నారు. చాలా రోజుల తర్వాత కలుసుకోవడంతో వారందరూ చెప్పలేనంత అనుభూతికి లోనయ్యారు. ఆనందోత్సవాల నడుమ ఎంప్రతి ఒక్కరూ అలైబలై తీసుకొని సంతోషించారు. ఈ మధ్యకాలంలో చనిపోయిన తమ తోటి మిత్రులను గుర్తుచేసుకొని వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గురువులు శ్రీశైలం సత్తయ్య, భాస్కర్, జగన్ మోహన్, రాందాస్, ఇంద్రసేన, పెంటారెడ్డి, చైతన్యకుమార్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఆదిల్ల మల్లేష్, దేవేందర్ నాయక్, చక్రియ, అశోక్, గుడిసె మల్లేష్, ఎం శంకర్, డి అశోక్, ఆంధ్య నాయక్, డి.జంగయ్య, రాఘవాచారి, వెంకటేష్, మహేష్, ప్రభాకర్, రాజేష్, కన్నా, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడవాలి

- కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ అధ్యక్షుడు బంగారు గల్ల లాజర్.

మహేశ్వరం, సెప్టెంబర్ 2 నిజం, న్యూస్ ప్రతినిధి:ప్రతి ఒక్కరూ వైయస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడవాలని మహేశ్వరం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంగారు గల్ల లాజర్ అన్నారు. సోమవారం మహేశ్వరం మండల కేంద్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి బడు గు బలహీన వర్గాల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు. బడుగుల జీవితాలలో వెలుగులు నింపేందుకు ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ అభయ హస్తం, పెన్షన్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, రైతు రుణమాఫీ, జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టులు ఇంకా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను తీసుకురావడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్క కార్యకర్త పయనించాలని ఆయన పేర్కొన్నారు. స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ఆలోచనలను సంక్షేమ కార్యక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి ముందుకు తీసుకు పోవడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో సంక్షేమ రాజ్యం కొనసాగుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోనే అన్ని వర్గాలకు సమచితస్థానం కల్పించబడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శివగంగ దేవాలయ చైర్మన్ అల్లె కుమార్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, నడికుడి శివ, అల్లే బిక్షపతి, దోమ శ్రీనివాస్ రెడ్డి, ఎస్. సుభాష్, ఆంధ్యా నాయక్, సేవ్ నాయక్, ముని నాయక్, గుర్రం బిక్షపతి, గుర్రం బాలయ్య, పల్లె శివరాజ్, మహేందర్, కాకి యాదగిరి, ఇంద్రకంటి నరసింహ గౌడ్, ఒగ్గు శంకర్, గుర్రం రమేష్, కావలి చంద్రయ్య, రాఘవేందర్ రెడ్డి, శశికాంత్ నాయక్, గద గూటి హరి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మాడ్గుల సెప్టెంబర్ 02 (నిజం చెపుతాం): రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి ఇర్విన్ లో చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని బొల్లంపల్లి గ్రామ పంచాయతీలోని చల్లపల్లి గ్రామానికి చెందిన కొమ్ము అశోక్ అత్తగారి ఊరు రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామానికి ద్విచక్ర వాహనంపై హైదరాబాదు నుండి ఆదివారం రాత్రి వస్తుండగా ఇర్విన్ కు సమీపంలోకి రాగానే ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

" వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ " కు డా. కొప్పుల విజయ్ కుమార్ ఎంపిక

శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హఫీజ్ పేట్ ఆగస్టు 31 శనివారం (నిజం చెపుతాం న్యూస్)న్యూఢిల్లీ : వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ కు సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ రియాలిటి ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ అకాడమీ, న్యూఢిల్లీ వారి ద్వారా సెప్టెంబర్ 14 న బెంగళూరులో నిర్వహించే కార్యక్రమంలో " వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ " తీసుకోవడానికి లెటర్ వచ్చిందన్నారు. తాను చేసిన ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు, న్యాయ సేవా కార్యక్రమాలు చేసినందుకు గుర్తించి 16 దేశాల కమిటీ సభ్యుల ద్వారా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఇంతటి గొప్ప అవార్డు పొందే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మనము చేసే మంచి పనులే మనకు మార్గదర్శకాలు అని అన్నారు. ఈ అవకాశం రావడానికి సహకరించిన న్యాయ విభాగం మిత్రులకు, అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు..

ముంపు కాలనీలను పరిశీలించిన నీలం మధు ముదిరాజ్...

- ఇళ్లల్లో నీరు చేరడంతో భయ భ్రాంతులతో ఉన్న ప్రజలకు ధైర్యం తెలిపిన నీలం...

పటాన్ చెరు సెప్టెంబర్ 2(నిజం చెపుతాం) గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ ఉన్న ముత్తంగి,ఇస్నాపూర్ గ్రామాల నుండి వస్తున్న వరద నీరుతో చిట్కుల్ గ్రామ పంచాయతీ పరిధిలో ముంపు కు గురైన ప్రాంతాలను మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పరిశీలించారు. సోమవారం ఉదయం స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామపంచాయతీ కార్యదర్శి కలిసి రాధమ్మ కాలనీ, నాగార్జున కాలనీ, పార్థసారథి కాలనీలలో పర్యటించి ముంపు వల్ల కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రోడ్లపై భారీగా నిలిచిన నీటిని పరిశీలించారు.ఈ సందర్భంగా రోడ్లపై నిలిచిన నీటిని వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు.అనంతరం నీలం మధు మాట్లాడుతూ రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను యుద్ధ ప్రతిపాదికన పరిష్కరిస్తామన్నారు. పటాన్ చెరు నియోజికవర్గ వ్యాప్తంగా భారీ వర్షానికి రోడ్లు, కాలనీలలో భారీగా వర్షపు నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తున్నానన్నారు. అధికారులు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు వరదనీటి సమస్యపై అప్రమత్తంగా ఉండి పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలందరికీ అందుబాటులో ఉండి ముంపు సమస్యను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికప్రజాప్రతినిధులు,అధికారులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవునికి ఘన నివాళులు...

- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి.

మహేశ్వరం, సెప్టెంబర్ 2 నిజం, న్యూస్ ప్రతినిధి: రైతు బాంధవుడు మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి అని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి యు ఎఫ్ ఐ టి సి చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి కొనియాడారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా జిల్లా పార్టీ ఆఫీసులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచిన నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన తెలిపారు. ఆయన తెచ్చిన సంక్షేమ కార్యక్రమాలు నేటికీ కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కవితా బాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దేవగోని కృష్ణ, సీనియర్ నాయకులు కీసర యాది రెడ్డి, సురేందర్ రెడ్డి, విజయవర్ధన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మురళి గౌడ్, సైదులు యాదవ్, పరశురాం, కుమార్, సంతోష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దీనికి పరిష్కారం లేదా, మా పరిస్థితి ఇంతేనా ప్రశ్నిస్తున్న స్థానికులు...

శేరిలింగంపల్లి, 02 నిజాం చెపుతాం) :– యదా రాజా తథా ప్రజా, లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఈ సామెతలు కరెక్టుగా లింగం పల్లి రైల్వే అండర్ బ్రిడ్జి కి దీనికి పరిష్కారం చూపలేని అధికారులకి, స్థానిక రాజకీయ నాయకులకి వర్తిస్తుంది, కొన్ని కాలనీల ప్రజలు గజ గజ వణికి పోతున్నారు నాలుగు, ఐదు సంవత్స రాల క్రితం వచ్చిన వరద గుర్తొస్తుంది అని స్థానికులు వాపోతున్నారు ప్రస్తుతం లింగం పల్లి రైల్వే అండర్ బ్రిడ్జి కింద వరద నీరు నిలవడంతో గచ్చిబౌలికి రాకపోకలుబంద్ చేశారు దీనికి పరిష్కారం లేదా, మా పరి స్థితి ఇంతేనా అని స్థానికులు వాపోతున్నారు దీనికి పరిష్కారం చూ పండి ప్లీజ్ అని స్థానిక రాజకీయ నాయకులను వేడుకోవడం తప్ప వేరే మార్గం లేదని స్థానికులు అంటున్నారు ఇప్పటికైనా స్థానిక రాజకీయ నాయకులు, అధికారులు పట్టించుకోని పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.

మండలంలో అనుమతులు లేకుండానే జోరుగా ఫైనాన్స్ దందా

మాడ్గుల సెప్టెంబర్ 02 (నిజం చెపుతాం):అవసరం ఉన్న వారి ఆదుర్దాను ఇట్టే క్యాష్ చేసుకునే పనిలో కొందరు డబ్బులు ఇచ్చి ఆదుకుంటున్నామనే ముసుగులో అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చి తమ దందాను ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా అనుమతులు లేకుండ ఇష్టానుసారంగా ఫైనాన్స్ దందా చేస్తూ వారు మండలంలో తాము ఆడిందే ఆట పాడిందే పాట గా చాలాఇస్తున్నారు.పూర్తి గ్రామీణ నేపథ్యం ఉన్న మాడ్గుల మండలంలోని గ్రామాలు ఇప్పుడిప్పుడే వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతుండగా చిరు వ్యాపారులకు రోజువారిగా ఫైనాన్స్ ఇచ్చేవారు పర్మిషన్ లేకుండా తమ దందాను మూడు పూలు ఆరు కయలుగా కొనసాగిస్తూ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. ఫైనాన్స్ ఇచ్చే వారు మండలంలోని అన్ని గ్రామాలలో పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చి భూములను సైతం కుదవ పెట్టుకొని నాలుగు రూపాయల వడ్డీకి ఇచ్చి వారి వ్యవసాయ పొలాలని ఆక్రమించుకునే విధంగా పావులు కలుపుతున్నారు. ఇటీవల మాడ్గుల మండలంలో ఆన్లైన్ గేమ్, పొలాలు కుదవ పెట్టుకున్న వారికి తెలియకుండానే పొలాలను సైతం అమ్ముకునే స్థాయికి ఎదిగారంటే వారు వ్యవస్థను తమ కన్సనులలో ఏ స్థాయిలో ఉంచుకున్నారు అనేది గమనార్హం.మండలంలో విచ్చలవిడిగా నడుస్తున్న దందాలపై ఉక్కు పాదం మోపాల్సిన యంత్రాంగం అంతా మొద్దు నిద్రలో ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది.మండలంలో మునుముందు వడ్డీ వ్యాపారుల వల్ల ఎన్నో సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నందున ముందుగానే ప్రభుత్వ యంత్రాంగం వారిని కట్టడి చేసి విలాసాలకు అప్పులు చేసే వారిని కట్టడి చేయాల్సి ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

జిహెచ్ఎంసి కమిషనర్ ను కలిసిన కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్

సంగారెడ్డి సెప్టెంబర్ 02 (నిజం చెపుతాం) సోమవారం హైదరాబాద్ నగర జిహెచ్ఎంసి కమీషనర్ ఆమ్రపాలి ని హైదరాబాద్ జిహెచ్ఎంసి కార్యాలయంలో రామచంద్రాపురం డివిజన్ కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి ఎడతేరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో రామచంద్రపురం డివిజన్ లో ఉన్న పలు లోతట్టు ప్రాంతాలలో సీసీ రోడ్లు మట్టి రోడ్లలో ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియక ప్రజలు చాల ఇబ్బందుఊ పడుతున్నారని ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియక ప్రజలు గాయాల పాలౌతున్నారని కమీషనర్ కు వివరించి,సీసీ రోడ్లు కొరకు నిధులు మంజూరు చెయ్యనీ కోరినట్లు రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ తెలిపారు అందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్ వెంటనే నిధులు మంజూరు చేస్తా అని అలాగే మీ డివిషన్లో అభివృద్ధి కొరకు ప్రభుత్వంతో మాట్లాడి పెద్ద పనుల కొరకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయిస్తా అని హామీ ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు..

మాజీ ముఖ్యమంత్రి వైయస్ కు ఘన నివాళి...

గండిపేట్, ఆగస్టు 2 (నిజం చెపుతాం): ఆంధ్రప్రదేశ్ మాజీ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్వాన్ ఏ బ్లాక్ అధ్యక్షుడు కూరాకుల కృష్ణ మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రానికి ఎన్నో సేవలు చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతేకాకుండా నిరుపేదల విద్యార్థుల కోసం ఫీజు రియంబర్స్మెంట్, రైతుల కోసం ఉచిత కరెంటు తో పాటు రుణమాఫీ చేసిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి దేనని తెలిపారు. కాగా దేశంలోనే మొట్టమొదటగా ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టిన ఘనత వైయస్ దేనాని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల నూతన మండల కమిటీ ఎన్నిక

మాడ్గుల సెప్టెంబర్ 02 (నిజం చెప్తాం): మాడ్గుల మండల భవన నిర్మాణ కార్మికుల నూతన కమిటీని ఆమనగల్ ఏరియా కమిటీ కన్వీనర్ జె పెంటయ్య ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మండల నూతన కమిటీ ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా నరసింహ, ప్రధాన కార్యదర్శిగా ఈరమల్ల తిరుపతయ్య, కోశాధికారిగా పులికంటి సైదులు,ప్రచార కార్యదర్శి కొలే వెల్లి రవి, గౌరవ సలహాదారునిగా గజ్జ ముత్యాలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ డి ముస్తఫా,పి నరసింహ వీరితో పాటు మండలంలోని వివిధ గ్రామాల భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వరద ప్రవాహాన్ని పరిశీలించిన తల్లాడ పోలీస్ స్టేషన్ సిబ్బంది

సత్తుపల్లి కాంసెన్సీ (నిజం చెప్తా న్యూస్)%ొ%.....2.9.2024. నా తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షానికి వాగులు ఏరులు పొంగిపొర్లుతూ బిల్లుపాడు రామచంద్రపురం మధ్యలో ప్రవహించే వేరు మూడు రోజుల నుండి సుమారు 30 అడుగుల ఎత్తులో నీరు ప్రవహిస్తూ ఉండటం గమనించిన తల్లాడ ఎస్సై కొండలరావు మరియు వారి సిబ్బంది రోజుకి మూడుసార్లు ఉదయం మధ్యాహ్నం సాయంత్రం కష్టం అనుకోకుండా వర్షంలో కూడా ప్రయాణం చేస్తూ ప్రజలను నేల వైపు వెళ్ళకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ నా తల్లాడ పోలీస్ స్టేషన్ సిబ్బందికి మండల ప్రజలు బిల్లుపాడు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు

కుండ పోత వర్షాలు..అపార నష్టాలు

- మిర్చి నారుమల్లు నేలమట్టం
- బోరుమంటున్న అన్నదాతలు

చర్ల సెప్టెంబర్ 2 (నిజం న్యూస్) బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి కారణంగా గత నాలుగు రోజులుగా కురుస్తున్న కుండ పోత వర్షాలతో రైతన్నలు భారీగా నష్టపోయారు... చేతికి వచ్చిన మిరప నార్లు నేలమట్టం అవ్వడంతో బోరుమంటున్నారు. 100 గ్రాములు. 341.మిర్చి విత్తనాల ధర రూ 7500 లకు కొనుగోలు నారుమల్లు పోసిన రైతులు..ఆయా నారు దిబ్బలు కుండ పోత వర్షాలకు నేలమట్టమయ్యాయి. ఒక్కొక్క రైతు 50 ఎకరాల వరకు మిర్చి సాగు చేసే రైతన్నలు భారీగా నష్టపోయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..కొన్నిచోట్ల వరి పంట పొలాల కు గండ్లు పడి వరిపైర్లు కొట్టుకుపోయాయి. ఇప్పటికే అప్పులు చేసి లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టామని,గత సంవత్సరం మిర్చికి వైరస్ తెగుళ్ల బారినపడి దిగుబడి లేక పండిన పంటకు గిట్టుబాటు ధర లేక అప్పుల ఊబిలో పడ్డామని ఆవేదన చెందుతున్నారు.ఈ సంవత్సరం వేలాది రూపాయల మిర్చి విత్తనాలు కొనుగోలు చేసి పోసిన మిర్చినారు భారీ వర్షాలకు నేలమటం అయ్యయని మిర్చి మొక్కేతలు దగ్గర పడుతున్న సమయంలో అకాల వర్షాలకు పూర్తిగా నారుమల్లు దెబ్బతిన్నాయని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వానలు ఇంకా కొనసాగితే మిర్చి రైతులు కోట్లాది రూపాయలు నష్టపోయే అవకాశం ఉందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

రైతులతో పాటు డ్వాక్రా మహిళలు తీసుకున్న బ్యాంకు రుణాలు మాఫీ చేయాలి

- ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు డి. సీతామాలక్ష్మి రాష్ట్ర ప్రభుత్వాం పై డిమాండ్

భద్రాచలం సెప్టెంబర్ 2 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దుమ్ముగూడెం మండలం యలమంచి సీతారామయ్య భవనంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మండల మహాసభ కాశీనాగారం మాజీ సర్పంచ్ పూనేం కనకదుర్గ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు డి. సీత హమాలక్ష్మి మాట్లాడుతూ రైతులకు ఏ విధంగా అయితే బ్యాంకు రుణాలు మాఫీ చేశారో అదేవిధంగా మా డ్వాక్రా మహిళలు ఉన్న బ్యాంకు రుణాలు రుణమాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు, అదేవిధంగా ఇంటి స్థలాలు లేని వరకు వెంటనే ఇంటి స్థలాలు కేటాయించి ప్రభుత్వమే ఇల్లు కట్టి ఇవ్వాలని హామీ అన్నారు, అరులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఒంటరి మహిళలకు. వితంతువులకు. వికలాంగులకు వృద్ధాప్య పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని హామీ ఈ సందర్భంగా కేంద్రారాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు, ఈనెల 12వ తేదీన జరిగే అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు, ఈ మహాసభ లో పాల్గొన్నవారు జిల్లా నాయకురాలు ఎన్. లీలావతి, మచ్చారామదేవి,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి గౌతమి, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ మిడియం జయ, మడివి విజయలక్ష్మి, శ్వేత, అలివేలి, మడకం లక్ష్మి, కొమరం భద్రమ్మ, నాగమణి, సోయం సావిత్రి, సోంది కమల, సుభద్ర, జ్యోతి, సంధ్య, సుశీల, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం సెప్టెంబర్ 2 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం కాలేజీ గ్రౌండ్ సెంటర్.నందుదివంగతముఖ్యమంత్రివర్యులుడాక్టర్వైయస్.రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు అర్పించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుమాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రైతు రుణమాఫీ , రైతులకు ఉచిత విద్యుత్, ఉచిత అంబులెన్స్ సేవలు, ఫీజు రీయింబర్స్మెంట్ ప్రారంభించారని కొనియాడారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేతగా ముద్ర వేసుకున్న డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్ బొంబోతుల రాజీవ్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, నర్రా రాము, చుక్క సుధాకర్, భీమవరపు వెంకటరెడ్డి, చెగొండి శ్రీనివాస్, చింతాడి రామకృష్ణ, పుల్లగిరి నాగేంద్ర, రసమళ్ళ రాము యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, మాచినేని భాను, దుర్గ ప్రసాద్, కల్లురి భాను తదితరులు పాల్గొన్నారు.

ఒక్కడై.ముందడుగై... ఎవరో వస్తారని..ఏదో చేస్తారని ఎదురు చూడలేదు

భద్రాచలం సెప్టెంబర్ 2 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఒక్కడు.తానైముందడుగయ్యాడుచేతనమీసేవరంజిత్నాయక్.భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఆర్అండ్బి రహదారి,సిపిఐ ఆఫీస్ కు వెళ్లే దారిలో రోడ్డు పై పెద్ద గోతులు ఏర్పడాయిగత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఆ గొయ్యి ఇంకా పెరిగింది. నిండి ఉన్న వర్షపు నీటితో ఆ గొయ్యి కనపడక ద్విచక్రవాహనదారులు, పాదాచారులు పడి గాయపడ్డ సందర్భాలు ఉన్నాయి. దీనిని గమనించిన చేతనా మీ సేవా నిర్వహకుడు భూక్యా రంజిత్ నాయక్ ముందుకు కదిలి వచ్చాడు. రిక్షా తో మట్టి తెప్పించి,భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు భూక్యా మాన్ సింగ్ ,భద్రాచలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బానోత్ బాసు ,ధరావత్ భాస్కర్ ల సహాయంతో ఆ గుంతలను మట్టితో నింపారుఇది తాత్కాలికమే అయినప్పటికీ అధికారులకు కనువిప్పు కలిగే విధంగా ఉపశమనం కలిగించాడు. ఇప్పటికైనా సదరు శాఖ అధికారులు స్పందించి శాశ్వత మరమత్తు పనులను చేపట్టాలని కోరుతున్నాడు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాన్సింగ్, భాస్కర్, బాసు, గౌడబనేని చందు తదితరులు పాల్గొన్నారు.

వరదకి గురైన సుందరయ్య నగర్ , మేదర బస్తి, ప్రాంతంలో పర్యటించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: సెప్టెంబర్ 2 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లో మూడు రోజులుగా భారీ వర్షాల కారణంగా సుందరయ్య నగర్, మేదర బస్తి,లో పూర్తిగా పలు ఇండ్లు నీటిమట్టం అయిన తరుణంలో పినపాక ఎమ్మెల్యే పాయం సుందరయ్య నగర్, మేదర బస్తి లో పర్యటించి వరదకు గురైన బాధితులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, సుందరయ్య నగర్ నుంచి ప్రవహించే వాగుని సందర్శించారు, తదుపరి వరదకు గురైన ఇల్లను పరిశీలించారు తక్షణమే వరదకు గురైన అన్ని ఏరియాలలో బ్లీచింగ్ చెల్లించాలని, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 6 బంగారు పతకాలు,2 కాంస్య పతకాలు

భద్రాచలం సెప్టెంబర్ 2 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి.ఆగస్టు 31 మరియు సెప్టెంబర్ 1న హైదరాబాదులో జరిగిన తెలంగాణ స్టేట్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్ పోటీల లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు 6 బంగారు పతకాలు,2 కాంస్య పతకాలు,సాధించినట్లుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి తెలిపారు.భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన వారు జూనియర్స్ విభాగంలో 59 కేజీల విభాగంలో జి నిశాంత్ కు బంగారు పతకం మాస్టర్స్1విభాగంలో 74 కేజీల విభాగంలో ఎస్కే హమీద్ భాషా కు బంగారు పతకం, మాస్టర్స్ 2 విభాగంలో 74 కేజీలు విభాగంలో మహంతి వెంకటకృష్ణాజి (సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్) కు బంగారు పతకం మహిళల జూనియర్స్ విభాగంలో 76 కేజీల విభాగంలో మామిడి భూమిక కు బంగారు పతకం మరియు మణుగూరుకు చెందిన పర్సిక పాండురాజుకు 53 కేజీల కేటగిరీలో క్లాసిక్ మరియు ఏక్విప్పేడ్ లలో 2 బంగారు పథకాలు,భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ కు మాస్టర్స్ 1 విభాగంలో, 74 కేజీల విభాగంలో కాంస్య పతకం, 66 కేజీలు విభాగం లో కోమండ్ల వేణు కు కాంస్య పతకం , సాధించినట్లు తెలిపారు. ఈ పోటీలలో బంగారు పతకాలు సాధించిన విజేతలకు వచ్చే నెలలో గోవాలో జరిగే జాతీయ స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు ఎంపిక అవుతారని తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులను భద్రాద్రి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు భోగాల శ్రీనివాస్ రెడ్డి జనరల్ సెక్రటరీ జీవి రామిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి మల్లేష్, మరియు పట్టణ ప్రముఖులు, పలు క్రీడా సంఘాలు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, పట్టణ ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి,సిటీ స్టైల్ జిమ్ సభ్యులు అభినందించడం జరిగింది.

డ్రైనేజీ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం సెప్టెంబర్ 2 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఐటిడిఏ రోడ్డు లో డ్రైనేజీ పనులను ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుమాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక వరద నీరు రోడ్ల పైకి రావడం వల్ల ప్రజలకు ఇబ్బంది జరుగుతుందని, ప్రతి ఒక్కరూ కూడా ఇల్లు కట్టుకునే సమయంలో డ్రైనేజీ కొరకు కొంత స్థలం కేటాయించి మిగతా స్థలంలో ఇల్లు నిర్మించుకోవాలని తెలియజేశారు.లేని పక్షంలో డ్రైనేజీ నిర్మించడానికి స్థలం లేక వర్షపు నీరు రోడ్ల పైకి వస్తుందని దానివల్ల అనేక ఇబ్బందులు, సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు, మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, అరికెల తిరుపతిరావు, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, రసమళ్ళ రాము తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వై.యస్.ఆర్.వర్ధంతి

భద్రాచలం సెప్టెంబర్ 2 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దివంగత నేత మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా భద్రాచలంలోని మార్కెట్ సెంటర్ లో గల వైయస్సార్ విగ్రహానికి భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె ఆలీం. గౌరవాధ్యక్షులు ఎస్కే ఉస్మాన్. ఎండి బాబాజీ. సయ్యద్ యాకూబ్ పాషా సయ్యద్ యాకుబ్ పాషా లడ్డా. డేగల.శివ .భార్గవ్. సతీష్. అజయ్ సైరుద్దీన్. ఖాసీం పాషా పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నరోగులనుపరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం సెప్టెంబర్ 2 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఏరియా హాస్పిటల్ నందు సీజనల్ వ్యాధులతో ఇబ్బందిపడుతున్నరోగులనుపరామర్శించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుమాట్లాడుతూ వైద్యులు ఎవరు కూడా సెలవులు తీసుకోకుండా అందుబాటులో ఉంటూ హాస్పిటల్ కి వచ్చిన ప్రతి ఒక్కరికి వైద్యం అందించాలని ఆదేశించారు.హాస్పిటల్ లో ఉన్న ప్రజలతో మాట్లాడి వైద్యులు అందుబాటులో ఉంటారని భరోసా కల్పించారు.నాలుగు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న ఏరియా హాస్పిటల్ లో అనేక రకాల అనారోగ్య సమస్యలపై ప్రజలు వస్తా ఉంటారు. వారికి వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చేయొద్దని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ ముదిగొండ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు ,మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, అరికెల తిరుపతిరావు, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి , పుల్లగిరి నాగేంద్ర, రసమళ్ళ రాము, గాడి విజయ్, ఆకుల వెంకట్, మాచినేని భాను తదితరులు పాల్గొన్నారు...